www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -114 శనివారం 8 ఆగస్టు 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# 10న నాగార్జున సాగర్‌లో
# మహా వరుణయాగం

**పూర్ణాహుతికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు**

**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్‌ఆగస్టు 7(ప్రజావినికిడి):** తెలంగాణ ప్రజల సర్వతోముఖ శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల పదో తేదీన నాగార్జున సాగర్‌లో మహా వరుణయాగం నిర్వహిస్తున్నామనీ, పూర్ణాహుతి కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలనీ, కృష్ణాగోదావరి మహానదులు జలకళతో పరవళ్లు తొక్కాలనీ, నాగార్జునసాగర్‌తో పాటు మిగతాది 2లో...

# చేనేత రంగానికి
# రూ.980 కోట్లు

**చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..**

**పీపుల్స్ ప్లాజాలో వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల**

**రైతన్నకు, నేతన్నకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యతను ఇస్తోందని వెల్లడి**

**'నేతన్నకు భద్రత' కింద రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని అందిస్తున్నామన్న మంత్రి**

**హైదరాబాద్‌ఆగస్టు 7(ప్రజావినికిడి):** చేనేత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా స్టాల్స్‌తో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. భారతీయ సంస్కృతికి, వారసత్వానికి చేనేత ప్రతీక అని, గద్వాల, పోచంపల్లి, నారాయణపేట వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నకు, నేతన్నకు సమాన ప్రాధాన్యతను ఇస్తోందని మంత్రి తెలిపారు. మిగతాది 2లో...




# ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు
# మా అంతర్గత విషయం
## : అమెరికాకు భారత్ గట్టి కౌంటర్

**ఎఫ్‌సీఆర్‌ఏ సవరణ బిల్లుపై అమెరికా ఎంపీ వ్యాఖ్యలను ఖండించిన భారత్**

**ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ**

**విదేశీ నిధుల నియంత్రణపై అమెరికాలోనూ చట్టాలున్నాయని వెల్లడి**

**న్యూఢిల్లీ,ఆగస్టు 7(ప్రజావినికిడి):** విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు-2026 (ఖీజ=ూ)పై అమెరికా కాంగ్రెస్ సభ్యుడు చేసిన విమర్శలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని, దీనిపై ఇతరుల వ్యాఖ్యలు అనవసరమని స్పష్టం చేసింది. విదేశీ నిధుల నియంత్రణకు సంబంధించి అమెరికాతో సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తుచేసింది.మిగతాది 2లో...



# హైదరాబాద్‌లో భారీ
# బస్ టెర్మినల్ నిర్మాణం

**గాజులరామారంలో 100 ఎకరాల్లో ఏర్పాటు**

**ట్రాఫిక్ ను తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక**

**లోక్‌సభలో ధ్రువీకరించిన కేంద్రమంత్రి గడ్కరీ**



**న్యూఢిల్లీ,ఆగస్టు 7(ప్రజావినికిడి):** హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగర శివారులోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి భూమి కేటాయించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. ఈ బస్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనామిగతాది 2లో...




# నీట్ ప్రశ్నలు లీక్ చేసింది ఆ ముగ్గురే

**చార్జ్‌షీట్‌లో సీబీఐ స్పష్టం 20 వేల పేజీల ఆధారాలు ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో సమర్పించినట్టు వెల్లడి**

**ఎన్టీఏ విధి నిర్వహణలోనూ లోపాలున్నట్టు గుర్తించిన ఏసీబీ అధికారులు**

**న్యూఢిల్లీ ఆగస్టు 7(ప్రజావినికిడి):** నీట్ యూజీ పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనంటూ న్యూ ఢిల్లీలోని జంతర్

మిగతాది 2లో...

# బీజేపీ ఒంటరి పోరు

**జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎవరితోనూ పొత్తులు ఉండవని స్పష్టం చేసిన రామచందర్ రావు**

**రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై పోరాడాలని అధిష్ఠానం ఆదేశం**

**మండల, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి**

**తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు లక్ష్యమన్న నేతలు**




**న్యూఢిల్లీ,ఆగస్టు 7(ప్రజావినికిడి):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ విభాగం అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో ఎటువంటి పొత్తులు లేకుండానే బరిలోకి దిగుతామని ఆయన ప్రకటించారు.ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో భేటీ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడారు. "తెలంగాణలో బీజేపీ ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం" అని ఆయన ఉద్ఘాటించారు. రాష్ట్ర పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని, కేవలం అభిప్రాయ

# సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

**నేతన్న బీమా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలను ఆపేశారని మండిపాటు**

**రద్దు చేసిన పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్**



**హైదరాబాద్‌ఆగస్టు 7(ప్రజావినికిడి):** జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. 2లో...

# ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు..

**పలు కీలక శాఖలకు కొత్త కార్యదర్శుల నియామకం**

**కొంతమంది అధికారులకు పూర్తి అదనపు బాధ్యతల అప్పగింత**

**ఐఏఎస్ అమ్రాపాలి సహా కొందరికి పోస్టింగ్ ఇవ్వకుండా జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశం**

**గోదావరి పుష్కరాలకు ప్రత్యేక, సంయుక్త ప్రత్యేక అధికారుల నియామకం**

**ఆగస్టు 7(ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో భారీ స్థాయిలో పరిపాలన ప్రక్షాళన జరిగింది. పెద్ద ఎత్తున ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులను బదిలీ చేస్తూ, మరికొందరికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు (జీవో ఆర్టీ నెం.1539) జారీ చేశారు. ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. విద్యా, పర్యాటక, రవాణా, గృహనిర్మాణం వంటి కీలక శాఖలకు కొత్త అధిపతులు రాగా, కొందరు సీనియర్ మిగతాది 2లో...




# మిషన్ భగీరథ దేశానికే ఆదర్శం

**ఫ్లోరోసిస్ రక్కసిని (రూపు)మాపిన వ్యవస్థ**

**కాంగ్రెస్ నిర్లక్ష్యంతో నిర్వీర్యం : మాజీమంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్‌ఆగస్టు 7(ప్రజావినికిడి):** తెలంగాణలో ప్రతి ఇంటికీ సురక్షిత, స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన మిషన్ భగీరథ పథకం నేటితో పదేండ్లు పూర్తి చేసుకోవడం సంతోషకరమని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణలో ఇంటింటికీ తాగునీటి విప్లవానికి దశాబ్ది కాలం పూర్తయ్యిందని ఎక్స్ వేదికగా శుక్రవారం వీడియోను షేర్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ.. దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలో ఫ్లోరోసిస్ రక్కసిని మిగతాది 2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# హైదరాబాద్‌లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం

(మొదటి పేజి తరువాయి)

వేస్తున్నారు. లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జగద్గిరిగుట్ట సమీపంలో బస్ డిపో నిర్మాణం కోసం టీజీఎస్ఆర్టీసీ గతంలో హెచ్ఎంటీకి చెందిన స్థలాన్ని 99 ఏళ్ల పాటు లీజుకు కోరినట్లు తెలిపారు. అయితే, కేవలం 20 ఏళ్లకు మాత్రమే లీజుకు ఇవ్వగలమని, అదీ ఐదేళ్లకోసారి సమీక్షిస్తామని హెచ్ఎంటీ అధికారులు చెప్పారన్నారు. దీనికి అదనంగా ఏటా రూ.6 కోట్ల లైసెన్స్ ఫీజు చెల్లించాలని షరతు విధించడంతో ఈ ప్రతిపాదనను టీజీఎస్ఆర్టీసీ తిరస్కరించిందని గడ్కరీ వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో హెచ్ఎంటీ భూములకు సమీపంలోనే 100 ఎకరాల స్థలాన్ని టీజీఎస్ఆర్టీసీకి కేటాయించిందని గడ్కరీ స్పష్టం చేశారు. ప్రస్తుతం జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు రోజూ 404 ట్రిప్పులు నడుపుతున్నాయని, కొత్త డిపోతో ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత గాజులరామారం డిపోను అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్, సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్ ఏర్పాటు చేస్తారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు నగరం నడిబొడ్డుకు రాకుండా ఇక్కడి నుంచే తమ సర్వీసులను నడుపుతాయి. తద్వారా ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్టాండ్లపై ఒత్తిడి తగ్గి, నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించగలదని ప్రభుత్వం భావిస్తోంది.

# బీజేపీ ఒంటరి పోరు

(మొదటి పేజి తరువాయి)

భేదాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. సరైన సమయం చూసి పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన వెల్లడించారు.

తెలంగాణ ప్రభుత్వంలో పెరుగుతున్న అవినీతిపై పోరాడాలని, అధికారంలోకి వచ్చేందుకు పక్కా రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలని జాతీయ నాయకత్వం తమకు సూచించినట్లు రామచందర్ రావు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ఆరు గ్యారెంటీల అమలు తీరును ప్రజల్లోకి బలంగా తీసుకెళతామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరోసారి సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు.అన్ని మండలాల్లో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో 'డబుల్ ఇంజిన్ సర్కార్'ను ఏర్పాటు చేయడమే తమ అంతిమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు రాష్ట్రంలో పార్టీ బలాన్ని నిరూపించుకోవడానికి ఒక కీలకమైన మైలురాయిగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ!

(మొదటి పేజి తరువాయి)

ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ.18 వేల ఆర్థిక సాయం, రూ.లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బోర్డులను రద్దు చేసి, జీఎస్టీ విధించి దెబ్బతీస్తే.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత వైఖరి వీడి, రద్దు చేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించి నేతన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎఫ్‌సీఆర్ఏ బిల్లు మా అంతర్గత విషయం

(మొదటి పేజి తరువాయి)

అమెరికాకు చెందిన రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి రైలీ మూర్ ఆగస్టు 4న మాట్లాడుతూ, ఎఫ్‌సీఆర్ఏ బిల్లు క్రైస్తవులపై జరుగుతున్న స్పష్టమైన దాడి అని ఆరోపించారు. ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా లేదా పునరుద్ధరణ జరగకపోయినా.. చర్చిలు, మతపరమైన స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వం తన నియంత్రణలోకి తీసుకునే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ఈ విమర్శలపై గురువారం విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. భారత్‌లో చట్టాల రూపకల్పనకు పటిష్ఠమైన ప్రజాస్వామ్య ప్రక్రియ ఉందని, దేశీయ చట్టాలను సరైన కోణంలో అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు.విదేశాల నుంచి వచ్చే విరాళాలను నియంత్రించే 2010 నాటి చట్టానికి సవరణలు చేస్తూ ప్రభుత్వం ఈ కొత్త బిల్లును ప్రతిపాదించింది. దీని ప్రకారం, ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రద్దయిన లేదా గడువు ముగిసిన సంస్థల ఆస్తులను, విదేశీ విరాళాలను నిర్వహించడానికి ప్రభుత్వం నియమించిన అధికారికి అధికారాలు లభిస్తాయి. అయితే, ప్రార్థనా స్థలాల మతపరమైన స్వభావాన్ని యథాతథంగా కాపాడతామని ఈ బిల్లులో స్పష్టం చేశారు.

## చేనేత రంగానికి రూ.980 కోట్లు

(మొదటి పేజి తరువాయి)

చేనేత రంగానికి ఇప్పటివరకు రూ.980 కోట్లు విడుదల చేశామని, అందులో చేనేత రుణమాఫీ కింద రూ.49.27 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. 'నేతన్న భరోసా' ద్వారా ఏడాదికి రూ.18,000 ఆర్థిక సాయం, 'నేతన్నకు భద్రత' కింద రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. జియో ట్యాగింగ్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, ఐఐహెచ్‌టీ ద్వారా యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. త్వరలోనే పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికలను నిర్వహిస్తామని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## 10న నాగార్జున సాగర్‌లో మహా వరుణయాగం

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్రంలోని అన్ని జలాశయాలు, రిజర్వాయర్లు, చెరువులు సంపూర్ణంగా నిండిపోవాలని, ఎల్‌నినో వంటి ప్రకృతి వైపరీత్యాల ప్రభావం తెలంగాణపై లేకుండా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కృష్ణానది తీరాన నాగార్జునసాగర్ జలాశయం విజయవిహార్ ప్రాంగణంలో యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో 108 మంది ఋత్వికులు, 11 హోమకుండాలు, వేదఘోషల మధ్య అత్యంత వైభవోపేతంగా మహా వరుణయాగం నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. పూర్ణాహుతికి సీఎం హాజరవుతారని తెలిపారు. వరుణయాగంలో ప్రజలు, రైతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

## నీట్ ప్రశ్నలు లీక్ చేసింది ఆ ముగ్గురే

(మొదటి పేజి తరువాయి)

మంతర్ వద్ద విద్యార్థులు చేసిన సుదీర్ఘ పోరాటం విజయాన్ని సాధించింది. ఎట్టకేలకు మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అయితే 2026 నీట్ యూజీ పేపర్ ఎలా లీకైందన్న అంశంపై సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 94 పేజీలతో సీబీఐ ఓ నివేదికను తయారు చేసింది. సీబీఐ ఛార్జ్‌షీట్ వివరాల ప్రకారం ఒ ముగ్గురు సబ్జెక్టు నిపుణులు ప్రశ్నలను కంఠస్థం చేసి, చిట్టాల మీద రాసుకుని, బుక్స్‌లో సంబంధిత పేరాగ్రాఫ్‌లను మార్క్ చేసి మరీ పేపర్ లీకేజీకి పాల్పడ్డారు.

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సంబంధించిన బృందంలోని ముగ్గురు సబ్జెక్ట్ నిపుణులు పేపర్ లీకేజీకి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. క్వశ్చన్ పేపర్లను తయారు చేసే బృందంలో ఆ ముగ్గురూ ఉన్నారనీ, పీవీ కులకర్ణి, మనీశ్ మాంధారే, మనీషా హవల్దార్.. అనే ముగ్గురు నీట్ యూజీ పేపర్ లీకేజీకి కారణమని ప్రాథమికంగా గుర్తించినట్టు తెలిపింది. కెమిస్ట్రీ సబ్జెక్టులో కులకర్ణి నిపుణుడు. వృక్ష శాస్త్రంలో మాంధారే, భౌతిక శాస్త్రంలో హవల్దార్ నిపుణులు. నీట్ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటివరకు మొత్తం 13 మంది నిందితులను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ఎన్టీఏ సెంటర్‌లో ప్రశ్నాపత్రాలను తయారు చేస్తున్న సమయంలోఁడ ఈ ముగ్గురు నిందితులు ప్రశ్నలను కాపీ చేసి వాటిని చీటీలపై రాసుకున్నారనీ, కొన్ని ప్రశ్నలను ఎన్సీఈఆర్టీ బుక్స్‌లో ఉన్న పేరాగ్రాఫ్‌ల్లో మార్క్ చేసినట్టు సీబీఐ ఛార్జ్‌షీట్ ద్వారా వివరించింది. ఆ ముగ్గురు నిందితులకు ఎన్టీఏలో క్వశ్చన్ సెట్టింగ్, ట్రాన్స్‌లేషన్ సెక్షన్లకు యాక్సెస్ ఉందని సీబీఐ ఛార్జ్‌షీట్ ద్వారా తెలిసింది. ఎన్టీఏ సెంటర్ నుంచి సేకరించిన సమాచారాన్ని నమ్మకమైన వ్యక్తులు, కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యార్థులకు చేరేలా చేశారనీ, అయితే ఈ ప్రక్రియ డిజిటల్ విధానాలను వాడకుండా .. నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేశారని తెలిపింది. ఆర్థికంగా లాభపడేందుకు, ట్యూషన్ విద్యార్థుల్లో సక్సెస్ రేటును పెంచేందుకు నిందితులు ఇలా చేశారని సీబీఐ పేర్కొన్నది. ప్రయివేటు కోచింగ్ సెషన్స్ సందర్భాల్లో లీక్ చేసిన ప్రశ్నలను విద్యార్థులతో రాయించారని, వాటికి సంబంధించిన ఆధారాలను సేకరించినట్టు కూడా సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో తెలిపింది. తేలికైన ప్రశ్నలను కంఠస్తం చేసి, ఆ తర్వాత తమ హోటల్ రూమ్‌లో వాటిని పేపర్‌పై రాసుకునేవారని ఛార్జ్‌షీట్‌లో సీబీఐ అధికారులు తెలిపారు.

గత మే 12 వ తేదీన పేపర్ లీకేజీ కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 72 మంది ఆఫీసర్లతో బృందాలను ఏర్పాటు చేసింది. 8 మంది సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు కూడా సీబీఐ విచారణకు సహకరించారని తెలిపింది. మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీతో పాటు ఇతర రాష్ట్రాల్లోని 92 ప్రాంతాలలో సోదాలు చేపట్టారు. ఆ తనిఖీల్లో డిజిటల్, కమ్యూనికేషన్ డివైస్‌లు, డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న ఆధారాలకు చెందిన ఫోరెన్సిక్ ఇమేజింగ్ జరిగినట్లు సీబీఐ వెల్లడించింది. మే 13వ తేదీన ఈ కేసులో తొలి నిందితుడిని అరెస్టు చేశారు. కోచింగ్ సెంటర్లకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. డబ్బు లావాదేవీల కోణంలోనూ కూడా దర్యాప్తు చేపట్టారు. అనేక బ్యాంక్ అకౌంట్లు, బ్యాంక్ లాకర్లు, డీమాట్ అకౌంట్లను సీజ్ చేసినట్లు సీబీఐ తన రిపోర్టులో పేర్కొన్నది.

ఎన్టీఏ విధి నిర్వహణలోనూ లోపాలు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించామన్నారు. ఎన్టీఏ కేంద్రం వద్ద చెకింగ్ కానీ ఫ్రిస్కింగ్ కానీ సమర్థవంతంగా లేవని తెలిపారు. పీవీ కులకర్ణి ఈ కేసులో ఏ2 నిందితుడని, అతను మూడు సెట్ల ప్రశ్నాపత్రాలకు చెందిన ట్రాన్స్‌లేషన్ వర్క్ కూడా చేశారని తెలిపారు. మూడు రోజుల వ్యవధిలో అతను 135 ప్రశ్నలను ట్రాన్స్‌లేట్ చేశాడని తన ఛార్జ్‌షీట్‌లో సీబీఐ పేర్కొన్నది. 13 మంది నిందితుల్లో ముగ్గురు ఎన్టీఏ సబ్జెక్ట్ నిపుణులు, కోచింగ్ వ్యక్తులు, మధ్యవర్తులు, లాభపడిన విద్యార్థులు ఉన్నారని తెలిపింది. ఎన్టీఏలో పనిచేస్తున్న కొందరు తమ అధికారాన్ని వాడుకుని రహస్య సమాచారాన్ని సేకరించినట్టు గుర్తించామన్నారు. ఈ కేసుతో లింకున్న సుమారు 20 వేల పేజీల ఆధారాలను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టులో సీబీఐ సమర్పించింది. విచారణలో భాగంగా 360 మంది సాక్ష్యులను పేర్కొన్నది. ప్రస్తుతం 13 మంది నిందితులు జుడిషియల్ కస్టడీలోనే ఉన్నారు.

# ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు..

(మొదటి పేజి తరువాయి)

అధికారులను జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశించడం గమనార్హం. మొత్తం 22 మంది అధికారులకు సంబంధించిన బదిలీలు, నియామకాలు, అదనపు బాధ్యతల వివరాలు కింది విధంగా ఉన్నాయి.

**బదిలీలు, నియామకాల వివరాలు:**

1. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (సర్వీసెస్, హెచ్ఆర్ఎం), సాధారణ పరిపాలన శాఖలో పనిచేస్తున్న షంషేర్ సింగ్ రావత్‌ను బదిలీ చేసి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆయనకు అదనంగా యువజన సర్వీసులు & క్రీడలు, సర్వీసెస్ & హెచ్ఆర్ఎం, జీపీఎం, ఏఆర్ విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.
2. సాధారణ పరిపాలన శాఖ (పొలిటికల్) ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా ఉన్న జె. శ్యామలరావును పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయనకు ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, జీఏడీ (పొలిటికల్) విభాగాల ముఖ్య కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు.
3. పాఠశాల విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న కోన శశిధర్‌ను రవాణా, రోడ్లు-భవనాల శాఖ కార్యదర్శిగా బదిలీ చేశారు. ఆయనకు మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ కార్యదర్శిగా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు.
4. ఎస్జీ & ఎస్డబ్ల్యూ డైరెక్టర్‌గా ఉన్న ఐఎఫ్ఎస్ అధికారి ఎం. శివ ప్రసాద్‌ను ఏపీఎస్ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఈ మేరకు ఆయన సర్వీసులను రవాణా శాఖకు అప్పగించారు. ఆయనకు ఎస్జీ, ఎస్ డబ్ల్యూ డైరెక్టర్ పోస్టుకు అదనపు బాధ్యతలు కొనసాగుతాయి.
5. ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కాటా అమ్రపాలిని ఆ బాధ్యతల నుంచి తప్పించారు. తదుపరి పోస్టింగ్ కోసం ఆమెను సాధారణ పరిపాలన విభాగానికి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.
6. ఏపీపీఎస్సీ కార్యదర్శిగా ఉన్న పట్టన్‌శెట్టి రవి సుభాష్‌ను ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. ఆయనకు సీఈవో (ఏపీటీఏ), ఏపీపీఎస్సీ కార్యదర్శి పోస్టులకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.
7. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎస్. సురేష్ కుమార్‌ను గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారిగా నియమించారు. ఆయన తన ప్రస్తుత బాధ్యతలతో పాటు ఈ అదనపు విధులను నిర్వర్తిస్తారు.
8. ఉన్నత విద్యాశాఖ కమిషనర్‌గా ఉన్న డాక్టర్ నారాయణ భరత్ గుప్తాను గోదావరి పుష్కరాల సంయుక్త ప్రత్యేక అధికారిగా నియమించారు. తన ప్రస్తుత విధులతో పాటు ఈ బాధ్యతలు అదనంగా చూస్తారు.
9. ఏపీ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా ఉన్న ముత్యాలరాజు రేవును పురావస్తు, మ్యూజియంల కమిషనర్‌గా బదిలీ చేశారు. డిప్యూటీ సీఎం వద్ద ఓఎస్డీగా పునర్నియమితులైన కె. వెంకట కృష్ణకు రూరల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.
10. సెకండరీ హెల్త్ డైరెక్టర్‌గా ఉన్న కేవీఎన్ చక్రధర బాబుకు ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ కమిషనర్, జాతీయ ఆరోగ్య మిషన్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు.
11. పోస్టింగ్ కోసం వేచి ఉన్న హెప్సిబా రాణి కొర్లపాటిని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. ఏపీ గృహ నిర్మాణ కార్పొరేషన్ వీసీ & ఎండీగా, ఏపీ బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం కమిషనర్‌గానూ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.
12. ఏపీ గృహ నిర్మాణ కార్పొరేషన్ వీసీ & ఎండీగా ఉన్న పి. అరుణ్ బాబును బదిలీ చేసి, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. ఆయుష్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు.
13. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎవీ=ణూా) మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఉన్న ఎన్. తేజ్ భరత్‌కు పోస్టింగ్ ఇవ్వకుండా, సాధారణ పరిపాలన శాఖకు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.
14. ఆర్టీజీఎస్ సీఈవోగా ఉన్న ప్రఖర్ జైన్‌ను వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా బదిలీ చేశారు.
15. ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ ఎండీగా ఉన్న గీతాంజలి శర్మకు ఆర్టీజీఎస్ సీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.
16. సీసీఎల్ఏ కార్యాలయంలో జాయింట్ సెక్రటరీగా ఉన్న చేతన్ టీఎస్‌కు విపత్తుల నిర్వహణ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు.
17. టీటీడీ జేఈవో (హెల్త్, ఎడ్యుకేషన్)గా పునర్నియమితులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎ. శరత్‌ను టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించారు.
18. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ప్రభల గోపీనాథ్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జేఈవో (హెల్త్, ఎడ్యుకేషన్)గా నియమించారు.
19. పోస్టింగ్ కోసం వేచి చూస్తున్న ఏఏఎల్ పద్మావతిని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సీఈవోగా నియమించారు.
20. పోస్టింగ్ కోసం వేచి ఉన్న ఎం. జయకృష్ణను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించారు.
21. ఏపీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీగా ఉన్న బి. అనిల్ కుమార్ రెడ్డిని బాధ్యతల నుంచి తప్పించి, జీఏడీకి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.
22. ఏపీ టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న ఐఎఫ్ఎస్ అధికారి బి. సునీల్ కుమార్ రెడ్డికి ఏపీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

# మిషన్ భగీరథ దేశానికే ఆదర్శం

(మొదటి పేజి తరువాయి)

రూపుమాపిన సుజల వ్యవస్థగా పేరుగాంచిందని వివరించారు. మాజీ సీఎం కేసీఆర్ దూరదృష్టితో రూపుదిద్దుకున్న మిషన్ భగీరథ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిర్వీర్యమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సరిగ్గా పదేండ్ల క్రితం ఇదే రోజు గొప్ప ఆలోచనతో ప్రారంభమైన ఈ పథకం ప్రజల తాగు నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపిందని తెలిపారు. మిషన్ భగీరథ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న అతిపెద్ద తాగునీటి మౌలిక వసతుల ప్రాజెక్టుగా నిలిచిందని గుర్తు చేశారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచి హర్ ఘర్ జల్ పథకం అయిందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఒక పథకం కాదనీ, తెలంగాణ ప్రజల జీవితాలను మార్చిన మహత్తరమైన ప్రణాళిక అని వివరించారు.

రాష్ట్రంలో ఏ ఇంట్లోనూ తాగునీటి కోసం ఇబ్బంది ఉండకూడదనీ, ఏ తల్లి కూడా బిందె పట్టుకుని కిలోమీటర్ల దూరం నడవకూడదనీ, ఏ గ్రామం కూడా వేసవిలో నీటి ఎద్దడి ఎదుర్కోకూడదనే సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వం ఈ బృహత్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.

తెలంగాణ ఏర్పాటుకు ముందు దయనీయ పరిస్థితి

తెలంగాణ ఏర్పాటుకు ముందు అనేక గ్రామాలు, తండాలు, మారుమూల ప్రాంతాల్లో తాగునీటి పరిస్థితి దయనీయంగా ఉండేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. తాగునీటి కోసం బిందెలు మోసుకుంటూ కిలోమీటర్ల దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకోవడం మహిళలకు నిత్యకృత్యంగా ఉండేదని తెలిపారు. చాలా గ్రామాల్లో చేతిపంపులు, బోర్లు, స్థానిక నీటి వనరులపైనే ప్రజలు ఆధారపడేవారని పేర్కొన్నారు. భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని తెలిపారు. ఫ్లోరైడ్ సమస్య ఉన్న ప్రాంతాల్లో విషపూరితమైన నీటినే తాగాల్సిన పరిస్థితులు ఉండేవని ఆందోళన వ్యక్తం చేశారు. దానివల్ల ఎముకలు వంకర్లు తిరిగి ఎదుగుదల ఆగిపోయేదని వివరించారు. మారుమూల ప్రాంతాల్లో కలుషిత నీటి కారణంగా మలేరియా, డెంగీ, డయేరియాతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేవారని తెలిపారు. ఈ దుస్థితిని మార్చాలంటే తాత్కాలిక చర్యలు సరిపోవని గుర్తించిన కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా ఒక సమగ్ర తాగునీటి గ్రిడ్‌ను నిర్మించాలనే ఆలోచన చేశారని పేర్కొన్నారు. ఆ బృహత్తర యజ్ఞమే మిషన్ భగీరథ అని గుర్తు చేశారు.

ఇంటింటికీ సమగ్ర తాగునీటి వ్యవస్థ

గోదావరి, కృష్ణా నదుల నుంచి ఉపరితల ప్రవాహ జలాన్ని సేకరించి, శుద్ధి చేసి, భారీ పైప్‌లైన్ల ద్వారా గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలకు తరలించి ఇంటింటికీ సరఫరా చేసే సమగ్ర తాగునీటి వ్యవస్థను నిర్మించామని హరీశ్‌రావు తెలిపారు. వేల కిలోమీటర్ల పైప్‌లైన్లు, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, రిజర్వాయర్లు, పంపింగ్ స్టేషన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులతో ఒక భారీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. తాగునీటి అవసరాలను ఒకే సమగ్ర వ్యవస్థతో పరిష్కరించాలనే ఆలోచన అప్పట్లో దేశంలోనే అరుదైనదని తెలిపారు. అందుకే మిషన్ భగీరథ తెలంగాణ అభివృద్ధి చరిత్రలో మాత్రమే కాకుండా దేశ చరిత్రలోనే ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచిందని వివరించారు. మిషన్ భగీరథ ప్రభావంతో గ్రామీణ తెలంగాణలో మహిళలు తాగునీటి కోసం పడే కష్టాలు తగ్గాయని పేర్కొన్నారు. తాగునీటి అవసరాలు తీరిపోవడంతోపాటు ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో సురక్షితమైన తాగునీటిని అందించడంలో మిషన్ భగీరథ కీలక పాత్ర పోషించిందని వివరించారు. ఫ్లోరైడ్ రహిత తెలంగాణకు మిషన్ భగీరథ సాధించిన ఖ్యాతి అని పేర్కొన్నారు. దాన్ని కేవలం ప్రభుత్వ పథకంగా చూడలేమనీ, ఇది తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను మార్చిన సమగ్ర వ్యవస్థ అని తెలిపారు. తాగునీటితో ప్రజల ఆరోగ్యాలను కాపాడిన అమృత జల ప్రణాళిక అని పేర్కొన్నారు.

## ఆందోళన వద్దు.. నేను మీతోనే! ఎన్‌డీయే ఎంపీలకు మోదీ హామీ.. 37 మందితో అల్పాహార భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** పార్లమెంటు.. ప్రజాస్వామ్య అత్యున్నత దేవాలయమని ప్రధాని మోదీ అన్నారు. అయితే దాని కార్యకలాపాలను తరచూ అడ్డుకోవడం బాధాకరమని చెప్పారు. గందరగోళం కారణంగా కొత్త సభ్యులకు సభలో మాట్లాడే అవకాశం లభించడం లేదన్నారు. ఇది వారికి జరుగుతున్న అన్యాయమని.. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరగాలని వ్యాఖ్యానించారు. దీనిపై ఆందోళన చెందాల్సిన పనిలేదని.. కొత్త సభ్యులకు తన మద్దతు ఉంటుందని తెలిపారు. శుక్రవారం తన అధికార నివాసంలో ఆయన 37 మంది ఎన్‌డీయే ఎంపీలతో అల్పాహార విందు సమావేశంలో పాల్గొన్నారు. వీరిలో 20 మంది ఎన్‌సీపీఐ ఎంపీలు (టీఎంసీ రెబెల్స్), శివసేన(శిండే)లో చేరిన ఆరుగురు శివసేన-యూబీటీ ఎంపీలతో పాటు అన్నాడీఎంకే, ఆర్‌పీఐ (అథావలే), రాష్ట్రీయ లోక్‌మోర్చా, యూపీపీఎల్ సభ్యులు కూడా ఉన్నారు. 'మీమీ రాష్ట్రాల అభివృద్ధి కోసం పాటుబడండి. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుంది.



ఎన్‌డీఏ ఓ కుటుంబం. మనమంతా భాగస్వామ్య పార్టీలం. ప్రతి ఒక్కరికీ గౌరవం, అవకాశం దక్కుతాయి. ప్రతి మిత్రపక్షానికే కాదు.. ప్రతి ఎంపీకీ తోడుగా ఉంటా. ఎవరి గురించీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి పని కావాలన్నా నేరుగా ప్రధాని కార్యాలయాన్ని సందర్శించండి' అని మోదీ ఎంపీలకు సూచించారు. ఆ తర్వాత ప్రతి ఒక్క ఎంపీతో వ్యక్తిగతంగా మాట్లాడారు. సమావేశానికి కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రి రాందాస్ అథావలే, ఇటీవల జరిగిన ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీకి హాజరుకాని టీఎంసీ రెబెల్స్ ఖలీలుర్ రహమాన్, యూసఫ్ పఠాన్, అబూ తాహెర్ ఖాన్ కూడా హాజరయ్యారు. ప్రధానికున్న పరిజ్ఞానం, తమ పట్ల చూపిన గౌరవం చూసి విస్మయం చెందామని ఎన్‌సీపీఐ ఎంపీ కకోలీ ఘోష్ అన్నారు. మంచి ఆరోగ్యం కోసం ప్రతి రోజూ యోగా చేయాలని మోదీ నొక్కిచెప్పారని ఎన్‌సీపీఐ నాయకుడు సుదీప్ బందోపాధ్యాయ్ అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 8 ఆగస్టు 2026

## ఇప్పగూడెంలో తల్లిపాల వారోత్సవాలు



**వాజేడు,ఆగష్టు, 8,(ప్రజావినికిడి):**
ఇప్పగూడెం అంగన్వాడిలో టీచర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి ఈ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదొడ్డి, సర్పంచ్ బొదెబోయిన భరత్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు అంగన్వాడీ టీచర్లు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం విజయవంతం చేద్దాం




**వాజేడు,ఆగష్టు 8,(ప్రజావినికిడి):**
వాజేడు మండల కేంద్రంలో ఆగష్టు 9,న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం విజయవంతం చెయ్యాలని ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక జెఏసి, పిలుపునిచ్చింది మండలంలో ప్రతి గ్రామాలనుండి ఆదివాసీ మహిళలు,కుల పెద్దలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గోని ఆదివాసీల ఐక్యతను తెలియజేయ్యాలని ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్బంగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు వాజేడు మండల ఆదివాసీ జెఏసి కమిటీ తెలిపింది ఆగస్టు 9,న వాజేడు మండల కేంద్రంలో జరిగే ఈ కార్యక్రమం ర్యాలీతో ప్రారంభమై జండా ఆవిష్కరణ జరుగుతుందని తర్వాత స్కూల్ పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు కావున గ్రామాల నుండి వేలాదిగా ఆదివాసి కుటుంబాలు తరలిరావాలని ఆదివాసీల ఐక్యత చాటి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాయం జానకి రమణ,జజ్జరి, సత్యనారాయణ, మోడెం నాగరాజు, పాయం అజయ్, తొర్రెం సంతోష్, చాప లక్ష్మణ్, తల్లడి,ప్రసాద్, వాసం సంతోష్, పాల్గొన్నారు

## ప్రతి ఆదివాసి గూడేలల్లో ఆకుపచ్చ జెండాలు ఎగరాలి

**ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జెఏసి పిలుపు**



**వాజేడు,ఆగష్టు 8,(ప్రజావినికిడి):**శుక్రవారం నాడు ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జెఏసి, ఆధ్వర్యంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని వెంకటాపురం మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేసి బోధపురం గ్రామంలో ఆదివాసీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) నాయకులు పూనేశీ. రామచందర్. పూనెం సాయిదొర, మాట్లాడుతూ, ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రతి ఆదివాసి గూడెంలో పచ్చ జెండాలు ఎగురవేయాలని ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని ఆదివాసి ప్రజానీకానికి పిలుపునిచ్చారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 పిసా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరుల పెత్తనం చెల్లదని వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏజెన్సీ ఏరియాలో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతం నుండి గిరిజనేతరులను మైదాన ప్రాంతాలకు తరలించాలని వారు డిమాండ్ చేశారు ఏజెన్సీ ప్రాంతంలో పిసా గ్రామ సభల ద్వారానే పార్లమెంటు చట్టమైన 1/70 చట్టాన్ని 5 వ షెడ్యూలు భూభాగంలో పటిష్టంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ని పునర్దించి ఏజెన్సీ ప్రాంతంలో 3 జీవో ప్రకారం గా 100/: శాతం ఉద్యోగా లు ఆదివాసీలకే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు 1/70చట్టం అమలుకై నిరసన కార్యక్రమం తెలపాలని అన్నారు. ఈకార్యక్రమంలో బోధపురంగ్రామ ప్రజలు, యువత, ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కనీతి వెంకటకృష్ణ, కుంజ మహేష్, వాసం, నారాయణ, ఉండం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


## బాచుపల్లి గ్రామంలో ఘనంగా "మదర్ సాల్" కార్యక్రమం..

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
బాచుపల్లి గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన "మదర్ సాల్" (మదర్సా) కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు గ్రామంలో సోదరభావం, ఐక్యత, శాంతియుత వాతావరణాన్ని పెంపొందించడంలో దోహదపడతాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణ రెడ్డి,మాజీ సర్పంచులు సుధాకర్, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, బిక్కన్ షా,కొలన్ యుద్ధం రెడ్డి,గోపాల్ రెడ్డి, జనార్ధన్,ఎస్.డి సాలీమ్,ఎస్.డి సాలీమ్ అక్బర్, ఫారూఖ్,చాంద్, అక్బర్, ఖాజా,శంకర్ రెడ్డి, జీతూ మాధవ్ రెడ్డి, సి.ఏచ్.జీతయ్య, కె.జీతయ్య,ఆగం శంకర్, వెంకటేష్,ఉదం రెడ్డి,జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఉప సర్పంచ్‌లకు గౌరవ వేతనాలు చెల్లించాలి





### చెక్ పవర్ అమలు పై డిమాండ్

**నాగోల్,ఆగస్టు, 7,(ప్రజావినికిడి):**
తెలంగాణ ఉప సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కొత్తపేట రాజధాని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఉప సర్పంచ్‌ల సమస్యలు, గౌరవ వేతనాల అంశంపై చర్చించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఉప సర్పంచ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి ఇప్పటికీ గౌరవ వేతనాలు అందడం లేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కల్పించడం స్వాగతించదగ్గ నిర్ణయమని,అదే విధంగా గౌరవ వేతనాలను కూడా వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ఉప సర్పంచ్‌లకు నెలవారీ గౌరవ వేతనం,విధుల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లాల వారీగా అధ్యక్షులను నియమించారు. ఈ సమావేశంలో సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు లావుడ్యా రాములు నాయక్,రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోప్పుల మహేష్, బందు యాకయ్య, ఉపాధ్యక్షులు దావు సంపత్ రెడ్డి,సుల్తాన్, ఎల్లయ్య, బత్తుల ప్రదీప్,నీలం రెడ్డి, ప్రధాన కార్యదర్శులు భాను చంద్రశేఖర్, వంగాల భాస్కర్ రెడ్డి,గౌరవ సలహాదారులు బేరి రామచందర్ యాదవ్,చెరుకు నరసింహ, నేనావత్ నారాయణ నాయక్,రేపాక స్వామి,అధికార ప్రతినిధి గుర్రం శ్రీధర్,ఎల్పుల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీని కట్టడి చేయాల్సింది పోయి..

# జర్నలిస్టులపై కేసులా.?

- కల్తీ పన్నీర్‌పై పోరాటం చేస్తే.. పోలీస్ స్టేషన్‌లో నిర్బంధమా.?
- కల్తీ మాఫియాకు అండ ఎవరిది.? జర్నలిస్టులపై పోలీసుల ఉక్కుపాదం ఎందుకు.?
- అక్రమాలను ప్రశ్నిస్తే నేరమా.? జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నమా.?
- కల్తీ పన్నీర్‌ను పట్టించేందుకు వెళ్తే.. రిపోర్టర్లపైనే కేసులా.?
- కల్తీ దందాపై సమాచారం ఇచ్చిన జర్నలిస్టులకు పోలీసుల వేధింపులా.?
- కల్తీ వ్యాపారులపై చర్యలు ఎక్కడ.? ప్రశ్నించిన జర్నలిస్టులపైనే కొరడా!
- ప్రజల ఆరోగ్యం కోసం పోరాడితే.. పోలీస్ స్టేషన్‌లో గంటల తరబడి కూర్చోబెట్టడమా.?
- కల్తీని అడ్డుకునే జర్నలిస్టులకే అడ్డంకులు, ఓయూ పోలీసుల తీరుపై తీవ్ర విమర్శలు
- కల్తీ మాఫియాను కాపాడుతున్నారా.? జర్నలిస్టులనే నిందితులుగా చేస్తున్నారా.?



**" ఉస్మానియా పోలీస్ స్టేషన్ పరిధిలోని హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 లో ఓ మిల్క్ షాపుకు కల్తీ సరఫరా అవుతున్నట్లు పన్నీర్ ప్యాకింగ్ అవుతున్నట్లు జర్నలిస్టులకు సమాచారం అందింది. ఇన్ఫర్మేషన్ ను కన్ఫర్మ్ చేసుకుని పోలీస్, టాస్క్‌ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులకు వరుసగా సమాచారం ఇచ్చినా ఫలితం శూన్యం.. ఫిర్యాదు చేసిన జర్నలిస్టులపైనే కేసు పెట్టారంటూ ఆవేదన..**

**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
కల్తీ ఆహార పదార్థాల తయారీ, సరఫరా, విక్రయాలపై హైదరాబాద్ సిపి సజ్జనార్,డీజీపీ సీవీ ఆనంద్, పోలీసు ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పోరాటంలో తాము సైతం భాగస్వాములమవుతామని భావించిన జర్నలిస్టులకు ఎదురైన పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కల్తీ ఆహార పదార్థాలపై వరుసగా ఇన్వెస్టిగేషన్ చేస్తూ, సమాచారం అందిన ప్రతిసారీ సంబంధిత పోలీసు, ఎస్ఓటి,ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందిస్తున్న రిపోర్టర్లకే పోలీసుల నుంచి ప్రశ్నలు,కేసులు, గంటల తరబడి స్టేషన్‌లో కూర్చోబెట్టే పరిస్థితి ఎందుకొచ్చిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
ఇప్పటికే అల్వాల్, సికింద్రాబాద్ పికెట్ ప్రాంతాల్లో కల్తీ ఆహార పదార్థాలకు సంబంధించి సమాచారం అందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని సీజ్ చేయించిన జర్నలిస్టులు. తాజాగా హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8లో కల్తీ పన్నీర్ సరఫరా అవుతున్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లారు. అక్కడ ఓ మిల్క్ షాప్ ముందు ఆటోలో పన్నీర్ ప్యాకింగ్ చేస్తున్న దృశ్యాలు కనిపించడంతో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించినట్లు జర్నలిస్టులు చెబుతున్నారు.
వెంటనే మేడ్చల్ జిల్లా ఎస్ఓటి అధికారులకు సమాచారం అందించగా,అది హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి వస్తుందని చెప్పడంతో హైదరాబాద్ పోలీసు అధికారులను సంప్రదించినట్లు వారు తెలిపారు. ఏసీపీ జగన్, సెక్టర్ ఇంచార్జ కరుణాకర్‌తో పాటు టాస్క్‌ఫోర్స్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చామని,ఫుడ్ సేఫ్టీ అధికారులకు, సంబంధిత హెల్ప్‌లైన్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.
ఫుడ్ సేఫ్టీ అధికారులు లొకేషన్ పంపాలని కోరడంతో లొకేషన్‌ను సైతం షేర్ చేసినట్లు జర్నలిస్టులు చెబుతున్నారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకునేలోపు రోడ్డుకు అవతలి వైపు వేచి ఉన్నారు. అయితే అప్పటికే అక్కడికి వచ్చిన పోలీసులు వాటిని పరిశీలించి అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం ఇచ్చినప్పుడు అక్కడికి వచ్చిన పోలీసులు సైతం పూర్తి వివరాలు సేకరించి తరువాత అధికారులతో మాట్లాడారు. షాపులో పని చేసి వ్యక్తి, ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో బంధువు ను అని ఒక వ్యక్తి దాదాపు 20 మంది వరకు వెంట తీసుకొచ్చి జర్నలిస్టుల పైనే చేయి చేసుకోవడం వారిని అసభ్య పదజాలాలతో దూషించడం తోపాటు వాళ్ళ ఆగడాలను చిత్రీకరిస్తున్న మహిళా జర్నలిస్టుపై దాడి చేసి ఫోన్ లాక్కున్నారు. "మీరు వెళ్లిపోండి.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయండి" అంటూ బెదిరించినట్లు జర్నలిస్టులు పేర్కొన్నారు.

### ఫిర్యాదు చేసిన వారిపైనే కేసా.?

దాడి,దురుసు ప్రవర్తనపై ఫిర్యాదు చేసేందుకు ఓయూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన జర్నలిస్టుల వాదన ప్రకారం.. దాదాపు సాయంత్రం 6 గంటల వరకు ఫిర్యాదు చేశామని అయితే తమ ఫిర్యాదుపై తక్షణ ప్రాథమిక విచారణ చేయకుండా, తమ తర్వాత దాదాపు రాత్రి 9 గంటలకు వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారని ఆరోపించారు. అనంతరం తమను పోలీస్ స్టేషన్ లోనే గంటల తరబడి విచారణ పేరుతో కూర్చోబెట్టారని వారు పేర్కొన్నారు. విచారణలో మీకు ఏ అధికారం ఉంది అక్కడికి వెళ్లడానికి.? అంటూ ప్రశ్నించారని జర్నలిస్టులు పేర్కొంటున్నారు. విధి నిర్వహణలో భాగంగానే అక్కడికి వెళ్లి ఫోటోలు, వీడియోలు తీసి, సంబంధిత అధికారులకు సమాచారం అందించామని చెప్పినా తమను నిందితుల మాదిరిగాఎ చూశారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకలిగా ఉందని, భోజనం తెప్పించాలని కోరినా స్పందించలేదని టిఫిన్ చేసి వస్తామని చెప్పినా బయటకు పంపలేదని,రాత్రి ఒంటి గంట వరకు పోలీస్ స్టేషన్‌లోనే కూర్చోబెట్టారని జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు. సంతకాలు తీసుకొని నోటీసులు ఇస్తామని చెప్పినా నోటీసులు ఇవ్వలేదన్నారు. తర్వాత రోజు ఆగస్టు 5న సాయంత్రం 5 గంటలకు రావాలని ఎస్సై కరుణాకర్ చెప్పడంతో స్టేషన్‌కు వెళ్లగా, రాత్రి 9 గంటల వరకు కూర్చోబెట్టి తమపై ఉన్న కేసులను పరిశీలించి నిర్ణయం తీసుకున్న తర్వాత నోటీసులు ఇస్తామని చెప్పారని జర్నలిస్టులు తెలిపారు.

### కల్తీని కట్టడి చేయాలా.? ప్రశ్నించే గొంతును కట్టడి చేయాలా.?

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ ఆహార మాఫియాను అడ్డుకునేందుకు సాక్షాత్ హైదరాబాద్ సీపీ సజ్జనార్,డీజీపీ సీవీ ఆనంద్, ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్న సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఉన్న అధికారులకు సమాచారం అందించిన జర్నలిస్టులే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తే ఇక అక్రమాలను వెలుగులోకి తెచ్చే ధైర్యం ఎవరికుంటుందనే ప్రశ్న తలెత్తుతోంది.
కల్తీ పన్నీర్ తయారి, సరఫరా చేసేవారిపై చర్యలా.? లేక కల్తీని బయటపెట్టే రిపోర్టర్లపై చర్యలా.?ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రయత్నం చేసిన జర్నలిస్టులను నిందితులుగా చూడటం సమంజసమేనా.? అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తే ప్రతి రిపోర్టర్‌పై కేసులేనా.? ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే శాఖాపరమైన విచారణ చేపట్టి, సంఘటనకు సంబంధించిన సీసీ కెమెరా దృశ్యాలు,ఫోన్ కాల్ వివరాలు, ఫిర్యాదుల తేదీలు,పోలీస్ స్టేషన్‌లోని సీసీ కెమెరాలను పరిశీలించాలని జర్నలిస్టులు కోరుతున్నారు. నిజానిజాలు నిగ్గుతేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
అక్రమాలను ప్రశ్నించే కలం బలహీనపడితే.. ప్రజల తరఫున నిలబడే గొంతు మూగబోతుంది. కల్తీ మాఫియాను కట్టడి చేయాల్సిన వ్యవస్థలే, ప్రశ్నించే జర్నలిస్టులనే కట్టడి చేస్తే ప్రజాస్వామ్యంలో మిగిలేది ఏమిటో ఉన్నతాధికారులే సమాధానం చెప్పాలి









# కూల్చడంతో పాటు అరెస్టులు చేయండి.

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్..




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** జగద్గిరిగుట్ట సర్వేనెంబర్ 348 /1 లో ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని వెంటనే వాటిని కాపాడాల్సిందిగా నేడు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వో రాజేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు ఎమ్మార్వో కి జగద్గిరిగుట్ట 348/1 లో జాంబవంతుని గుడి స్థలంలో గతంలో కూల్చివేసినప్పటికీ మళ్లీ మళ్లీ నిర్మాణాలు సాగుతున్నాయని,ఇలాగా అనేక ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని కావున కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగద్గిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన స్థలాలను హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం వెంటనే సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని లేకపోతే ఉన్న ప్రభుత్వ భూమి కూడా ప్రైవేట్ వ్యక్తుల చేతిలో వెళ్లే ప్రమాదం ఉందని దానివల్ల భవిష్యత్ తరాలకు ప్రభుత్వ భూమి అనేది లేకుండా పోతుందని అన్నారు.రాజీవ్ గృహకల్ప లోని షాపింగ్ కాంప్లెక్స్ కేటాయించిన భూమిని కూడా పట్టాలు ఉన్నాయని నెపంతో ఆక్రమించుకుంటున్నారని ఆ పట్టాలు నిజమో కావొ తెలుసుకొని ఫేక్ పట్టాలో సూచించిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, సోమయ్య నగర్ సలాసర్ స్థలం అనుకొని చిన్న ప్లాట్లుగా చేసి అమ్ముతున్నట్టు ప్రచారం జరుగుతుందని, వేద పాఠశాల నుండి వెళ్లే దారి పక్కన స్థలాలు కూడా ఆక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వెంటనే వాటిని కూల్చివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శి రాములు ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మండల కోశాధికారి సదానందలు పాల్గొన్నారు.

# బొమ్మ వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి) పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** 276వ డివిజన్ ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి) పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని, శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి,నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, స్టేట్ మాజీ జనరల్ సెక్రటరీ షేక్ రఫియా బేగం,మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్,డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, వరగాని వాసు, సురేందర్ యాదవ్,రమేష్, రఫత్,ఆలేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనము అదనపు గదుల ప్రారంభోత్సవం ఈ నెల 23వ తేదీన జరగనుంది.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపుర్ రాజు ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బూరుగు లక్ష్మీనారాయణ,బురుగుబాబు సత్యనారాయణ మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నక్క రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు




**హయత్ నగర్; ఆగస్టు,7,(ప్రజావినికిడి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లెక్చరర్ కాలనీలో తన నివాసంలో జన్మదిన వేడుకలు శుక్రవారం నాడు ఎంతో ఘనంగా జరిగాయి.జన్మదిన వేడుక సందర్భంలో నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో వచ్చి నక్క రవీందర్ గౌడ్ కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నక్క రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేసిన వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం..





**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల కీలక సమావేశంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి.రాబోయే"హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్ నగర్" పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు,సర్ ప్రక్రియ పురోగతిని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమీక్ష జరిగింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)ను బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంగా భావించి క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలన్న విషయాలను శ్రీధర్ బాబు మాట్లాడుతూ, వివరించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి,ప్రకాష్ గౌడ్,అరికెపూడి గాంధీ,జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, వజ్రేష్ యాదవ్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.

# ముగ్గురు అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్ల అరెస్ట్

## రెండు బంగారు మంగళసూత్రాలుబైక్ స్వాధీనం..









**నాగోల్,(నాగోల్):** చైన్ స్నాచింగ్, వాహన చోరీ కేసుల్లో పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర నేరస్థులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి రెండు బంగారు మంగళసూత్రాలుఒక బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్,నేరాలకు ఉపయోగించిన ఓపో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం..బీహార్ రాష్ట్రంలోని సమస్తిపూర్ జిల్లాకు చెందిన అంషు కుమార్ (26),సరోజ్ కుమార్ (23), విక్రమ్ కుమార్ (23) కూలీ పనుల కోసం ఇటీవల హైదరాబాద్‌కు వచ్చి యాకుత్‌పురాలో నివాసముంటున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చైన్ స్నాచింగ్‌లు, వాహన చోరీలకు కుట్ర పన్నారు.

ఈ క్రమంలో ఆగస్టు 3న మేడ్చల్‌లోని వెల్లమ్మతోట కాలనీ వద్ద బజాజ్ పల్సర్ బైక్‌ను చోరీ చేసి, అదే వాహనంతో ఆగస్టు 4న నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తట్టి అన్నారం, ఆర్.కే.నగర్‌లో ఓ మహిళ మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కెళ్లారు. అనంతరం ఆగస్టు 6న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామంలో మరో మహిళ మెడలోని ఐదు తులాల బంగారు మంగళసూత్రాన్ని అపహరించారు.

ఆగస్టు 7న ఆనంద్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న నాగోల్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పై నేరాలకు పాల్పడినట్లు ఒప్పుకోవడంతో కేసులను ఛేదించారు. నిందితుల వద్ద నుంచి రెండు బంగారు మంగళసూత్రాలు (మొత్తం 5 తులాలు), బజాజ్ పల్సర్ మోటార్‌సైకిల్, ఓపో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

కేసును చాకచక్యంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన సీసీఎస్ ఎల్.బి.నగర్ ఇన్‌స్పెక్టర్ గోవింద్, సరూర్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, వారి సిబ్బందితో పాటు నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ, సిబ్బంది సుభాష్, సాయి, లింగస్వామి, జగన్లను ఎల్బీనగర్ డీసీపీ శ్రీమతి డా. అనురాధ, ఐపీఎస్ అభినందించారు.

# కౌన్సిల్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





**షాద్ నగర్,ఆగస్టు 7, ప్రజావినికిడి);** షాద్‌నగర్ పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్మన్ అగ్గనూర్ బస్వం అధ్యక్షతననిర్వహించరూ.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై పురపాలక సంఘ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,ప్రజలకు అందుతున్న మౌలిక సదుపాయాలు,పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా,వీధి దీపాలు,రహదారుల అభివృద్ధి తదితర అంశాలపై సభ్యులతో సమగ్రంగా చర్చించారు.అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో వివిధ అభివృద్ధి అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేయగా,వాటిపై చర్చించి అవసరమైన తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశంలో చైర్మన్ అగునూరు బస్వం,వైస్ చైర్మన్, అందే మోహన్,మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,విద్యుత్ శాఖ ఏఈ వినోద్,కౌన్సిలర్లు,కో–ఆప్షన్ సభ్యులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రినీ ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్..





**షాద్ నగర్,ఆగస్టు 7,(ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్ర హెచ్ఐవీ/ఎయిడ్స్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయలక్ష్మి శుక్రవారం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు.

ఆసుపత్రిలోని ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ ను పరిశీలించి, హెచ్ఐవీ పరీక్షల నిర్వహణ, రికార్డుల నమోదు ప్రక్రియ,రోగులకు అందిస్తున్న సేవలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రిలో తప్పనిసరిగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించాలని,పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచాలని సూచించారు. హెచ్ఐవీ సోకిన గర్భిణులకు సకాలంలో చికిత్స అందిస్తే తల్లి,శిశువు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.

ల్యాబ్‌లో జరుగుతున్న పరీక్షల విధానాన్ని పరిశీలించిన ల్యాబ్ టెక్నీషియన్లతో మాట్లాడి పరీక్షల నిర్వహణ,నివేదికల జారీ విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే ఐసీటీసీ కౌన్సిలర్ శ్యామ్ నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి, నెలవారీ కన్సాలిడేషన్ నివేదికలను కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.(హెచ్ఐవీ) పాజిటివ్ వ్యక్తులతో మాట్లాడిన డాక్టర్ జయలక్ష్మి,వారికి ప్రతి నెలా యాంటీ రెట్రోవైరల్ మందులు నిరంతరంగా అందేలా చూడాలని సూచించారు.అన్ని రికార్డులను ఆఫ్‌లైన్‌తో పాటు హెచ్ఐఎంఎస్ పోర్టల్‌లో కూడా సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి హెచ్ఐవీ పరీక్షలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి,హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, రంగారెడ్డి జిల్లా హెచ్ఐవీ ప్రోగ్రామ్ మేనేజర్ నరేందర్,సూపర్‌వైజర్ రమేష్, ఐసీటీసీ కౌన్సిలర్ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నమ్మి భూమి పట్టా చేస్తే నట్టేట ముంచేశారు..

## మోసపోయిన వృద్ధురాలి ఆవేదన.

**రెవిన్యూ శాఖ అధికారులు స్పందించి తనాకు న్యాయం జరిగేలా చూడాలి..**

**భూమి కోల్పోయిన బొజ్జమ్మ కన్నీటి పర్యంతం..**




**తలకొండపల్లి,(ప్రజావినికిడి):**
కంటికి రెప్పలా చూసుకుంటారని నమ్మితే.. నట్టేట ముంచారు.వృద్ధాప్యంలో అండగాఉంటారనుకుంటే.. ఆస్తిని కాజేసి అన్యాయం చేశారు. కన్నకూతురు, మనవళ్లు, మనవరాళ్లకు సమానంగా చెందాలని రాసిచ్చిన గిఫ్ట్ డీడ్ భూమిని,ఓ మనవడి భార్య గుట్టుచప్పుడు కాకుండా తన పేరిట మార్చేసుకున్న ఉదంతం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో వెలుగుచూసింది.బాధితురాలి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నమ్మకమే శాపమైంది!వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ బొజ్జమ్మ, భర్త వెంకటయ్యల పెద్ద కుమార్తె కలమ్మ కొంతకాలం క్రితం అనారోగ్యంతోమరణించింది.ఆమెకు ఇద్దరు కుమార్తెలు,ఇద్దరు కుమారులు (నలుగురు సంతానం) ఉన్నారు.తల్లిలేని ఆ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని,అలాగే తన చిన్న కుమార్తె నాగమణి,మనవరాళ్లు పద్మ,రజిత,మనవళ్లు శేఖర్,రవిలు వృద్ధాప్యంలో తనను చూసుకుంటారని నమ్మకంతో బొజ్జమ్మ తన పేరుపై ఉన్న సర్వే నంబర్ 54 లోని 8ఎకరాల పట్టా భూమిని వారందరికీ గిఫ్ట్ డీడ్ ద్వారా రాసిచ్చింది.తెలియకుండా రిజిస్ట్రేషన్..విక్రయాలు అయితే, బొజ్జమ్మ నమ్మకాన్ని చిన్న మనవడు రవి భార్య సునీత వమ్ము చేసింది.వృద్ధురాలికి తెలియకుండానే ఆ (8)ఎకరాల భూమిని పూర్తిగా తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకుంది.అంతటితో ఆగకుండా అందులో కొంత భూమిని అప్పటికే విక్రయించేసింది.అంతేకాకుండా, పెద్ద మనవడు శేఖర్ పేరుపై ఉండాల్సిన భూమిని కూడా తన పేరిట మార్చుకుని, విక్రయించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని బాధితురాలు.ఆరోపించింది.అధికారులు స్పందించి న్యాయం చేయాలి..తన ఆస్తి తన పిల్లలందరికీ సమానంగా దక్కాలనే ఉద్దేశంతోనే ఇచ్చానని,కానీ ఇలా మోసపూరితంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవడం అన్యాయమని బొజ్జమ్మ కన్నీరుమున్నీరైంది.తన కుమార్తె నాగమణి,మనవరాళు పద్మ, రజితలకు ఈ భూమిలో సమాన హక్కులు,భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేస్తోంది.తన అనుమతి లేకుండా అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్లు, విక్రయాలపై ఉన్నతాధికారులు చట్టపరంగా సమగ్ర విచారణ జరపాలని




వేడుకుంటోంది. తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకుని,తన భూమిని తనకు లేదా తన చట్టబద్ధమైన వారసులకు అప్పగించి న్యాయం చేయాలని అధికారులను కోరుతోంది.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు రైతులు,బొజ్జమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగుపై పూర్తిగా ఆధారపడొద్దు..

**ప్రత్యామ్నాయ పంటలు, కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి..**

**వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలి..**

**జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి..**


**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
ఈ నెల 15వ తేదీ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండాప్రత్యామ్నాయ పంటల సాగు, కూరగాయల సాగు వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఐఏఎస్ సూచించారు. ప్రస్తుత వాతావరణ అంచనాలు,నీటి లభ్యత, జలాశయాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రైతులు సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.అధిక నీటి అవసరం ఉండే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల కంది,పెసర, మినుము,జొన్న,



సజ్జ, మొక్కజొన్న, నువ్వులు వంటి పంటలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు కూడా వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు.
అనిశ్చిత వర్షపాతం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చనిఅందువల్ల వాతావరణ హెచ్చరికలు, వ్యవసాయ శాఖ సూచనలను నిరంతరం అనుసరిస్తూ నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సెప్టెంబర్ నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఐఏఎస్ సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం ఉండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడంతో పాటు, వ్యవసాయ శాఖ అధికారుల సాంకేతిక సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని కోరారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు.

# నాణ్యతతో సమాచారాన్ని పకడ్బందీగా సేకరించాలి

**జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపకల్పనపై కలెక్టర్లతో రాష్ట జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి వీడియో కాన్ఫరెన్స్..**






**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ ( రూపకల్పన కోసం క్షేత్రస్థాయిలో నాణ్యమైన, ఖచ్చితమైన సమాచారాన్ని పకడ్బందీగా సేకరించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జనగణన2027 సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీ ప్రక్రియపై శుక్రవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ జిల్లా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ప్రభుత్వ విధానాల అమలు, పరిశోధనలు, పరిపాలనా అవసరాలకు అత్యంత ప్రామాణిక ఆధార గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అందువల్ల సమాచార సేకరణలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వంతో వివరాలు నమోదు చేయాలని సూచించారు. జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపకల్పన కోసం విద్య, వైద్యం,తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్యం, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్ మరియు రుణ సదుపాయాలు, విద్యుత్,ఇంధన వనరులు,భూమి మరియు సాగునీటి వినియోగం, వ్యవసాయం, తయారీ చేతివృత్తులు, గ్రామాలకు సంబంధించిన ప్రత్యేక అంశాలు, స్థానిక పరిశీలనలు తదితర తొమ్మిది ప్రధాన విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని సంపూర్ణంగా సేకరించాలని ఆమె తెలిపారు.
పట్టణ ప్రాంతాలకు సంబంధించిన టౌన్ డైరెక్టరీ షెడ్యూల్‌ను సంబంధిత ఛార్జ్ ఆఫీసర్లు (మున్సిపల్ కమిషనర్లు) నియమించిన అధికారుల ద్వారా పూరించాలని, పట్టణ పౌర సదుపాయాలు, పరిశ్రమలు, సామాజిక మౌలిక వసతులు, మురికివాడలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆయా శాఖల జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సకాలంలో సేకరించి ఛార్జ్ ఆఫీసర్లకు అందించాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వ సేవలకు సంబంధించిన వివరాలను డీసీహెచ్‌బీ (డిసి హెచ్ బి ) పోర్టల్ మరియు మొబైల్ అప్లికేషన్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. సమాచార నమోదు ప్రక్రియలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.విలేజ్ డైరెక్టరీ సమాచారాన్ని 31 డిసెంబర్ 2025ను ప్రామాణిక తేదీగా పరిగణించి, రెవెన్యూ గ్రామాల వారీగా మొబైల్ అప్లికేషన్ ద్వారా సేకరించాలని తెలిపారు.ఈ సమాచార సేకరణ కార్యక్రమాన్ని 2026 ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమాచార సేకరణలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జిల్లా అభివృద్ధికి ఉపయోగపడే ఈ కీలక సమాచారాన్ని అత్యంత విశ్వసనీయంగా సిద్ధం చేయాలని రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



**ఎల్బీనగర్,ఆగస్ట్ 7,(ప్రజావినికిడి):**జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ నగర్ లోని శ్రీ భావనా ఋషి దేవ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ పాలకవర్గం తాటి ఎల్లయ్య జాతీయ జెండా ఎగురవేసి మిఠాయి పంపిణీ చేసి సంబరాలు జరుపుతున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పద్మశాలీయులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని వారిని ప్రోత్సహించే బాధ్యత ప్రభుత్వం పైన ఎంతైనా ఉందని వారు సూచించారు. ప్రభుత్వం చేనేత బీమాను 8 లక్షల వరకు పెంచాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు డబల్ బెడ్ రూమ్ లను,చేనేత పించన్ లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబంధు పథకం దళితులకు దళిత బంధు పథకం తరహాలోనే చేనేత బంధు తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చేనేత కార్మికులు పనులు లేక చాలా దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని వారిని ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వం పైన ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గుర్రం చరణ్, పాలకవర్గం తీరందాసు నరసింహ,సంఘ సభ్యులు పాల్గొన్నారు

## నాగోల్ శుభం కన్వెన్షన్ సెంటర్ యెహోవా సాక్షుల మూడు రోజుల ప్రాదేశిక సమావేశము..

**నాగోల్,(ప్రజావినికిడి):**
యెహోవా సాక్షుల మూడు రోజుల ప్రాదేశిక సమావేశము శుక్రవారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ లో ప్రారంభ మైనవి. శనివారం ముఖ్యంగా పేరుగాంచిన కొండమీది ప్రసంగంలోని యేసు మాటల్ని పరిశీలించి, శాశ్వతంగా ఉండే సంతోషాన్ని ఎలా సొంతం చేసుకోవచ్చో తెలుసుకుంటారుఅలాగే ఆదివారం "మీరు నిధిని కనుగొన్నారా?" అనే ప్రసంగంలో, బైబిలు చెప్పే సత్యాలు



లక్షలమందికి ఎలా సంతోషాన్ని ఇచ్చాయో తెలుసుకుంటారుఅని యెహోవా సాక్షుల స్థానిక ప్రతినిధి కే వినోద్ కుమార్ అన్నారు. దాదాపు 200 మంది స్వచ్ఛందంగా సమావేశ ఏర్పాట్లలో పాల్గొన్నారని. కుటుంబాలుగా ఈ సమావేశానికి హాజరై పూర్తి ప్రయోజనం పొందారు అని సమావేశ కోఆర్డినేటర్ సాల్మన్ రాజ్ అన్నారు.ఈ సమావేశాలు ఆగష్టు 9 ఆదివారం వరకూ జరుగుతాయి.

## శాస్త్ర స్కూల్ సందర్శించిన ఎంఈఓ మనోహర్

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
పట్టణంలోని శాస్త్ర స్కూల్లో గత కొన్ని రోజులుగా విద్యార్థులకు టీసీలు,బోనఫైడ్ లు ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేయడం జరుగుతోంది విద్యార్థి తల్లిదండ్రులు స్కూల్ దగ్గరికి వచ్చి మా పిల్లల టీసులు, బోనఫైడ్ లు అడుగుతే మా దగ్గర లేవు.మేనేజ్మెంట్ కొత్తగా వచ్చిన గత మేనేజ్మెంట్ నీ అడగమని చెప్పడం జరుగుతుంది.మీరు డబ్బులు సంపాదించడం కోసం ఇష్టానుసారంగా పాఠశాలలు పెట్టడమే తప్ప విద్యార్థుల పట్ల ఎలాంటి బాధ్యత లేకుండా



మాట్లాడుతున్నారు.షాద్ నగర్ లో ప్రతి స్కూల్లో కూడా ఇదే మాదిరిగా ఇష్టాసారంగా విద్యార్థులు తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తూ వాళ్ళు డబ్బు మీద ఉన్నటువంటి శ్రద్ధను విద్యార్థుల మీద చూపించడం లేదు,విద్యార్థినీ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలుకూడానిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ విషయం(ఎంఈఓ)మనోహర్ దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించి స్కూల్ దగ్గరికి వచ్చి మేనేజ్మెంట్ తో మాట్లాడటం జరిగింది,ఈ సమస్యవెంటనేపరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పాఠశాల ఆవరణలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోవివేక్,అభి,ఏబీవీపీనాయకులువిజయ్,కోమల్, రాహుల్,ప్రశాంత్,జస్వంత్,ప్రశాంత్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని అనంతవేణి నగర్ కాలనీ నందు శ్రీ భావన ఋషీదేవ చేనేత సహకరసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు అరవింద్ రెడ్డి,శ్రీధర్ గౌడ్,అనిల్ చౌదరి,మనోజ్,సతీష్,బొమ్మ రఘురాం నేత,రుద్ర యాదగిరి నేత,అధ్యక్షులు రాపోలు తిరుమలేష,ఉపాధక్షులు వనం శ్రీరంగం,ప్రధాన కార్యదర్శి సూర్యాకళ,శివకుమార్,ముత్యాలు,లింగస్వామి,రాంప్రసాద్,రమేష్,సత్తయ్య,బిక్షపతి,ప్రభాకర్,రెబ్బ సోమ నారాయణ,జెల్ల వెంకటేశం,వట్నాల రమేష్, తిరుపతయ్య,పలువురు నాయకులు,సహకార సంఘం సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# చింతలకుంట డివిజన్ ఆర్టీసీ కాలనీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
చింతలకుంట డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో గత తొమ్మిది నెలలుగా రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో దాదాపు పది కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానిక ప్రజలు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో జంషీర్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డు నుంచి మజీదు వరకు రోడ్డు నిర్మాణం పూర్తయినప్పటికీ, మజీదు నుంచి ఎఫ్‌సీఐ కాలనీ జీమాట్ మీదుగా పద్మావతి కాలనీ వరకు రోడ్డు నిర్మాణం నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సంబంధిత ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, సంబంధిత అధికారులు,
ఇంజనీర్ దామోదర్, విఘ్నేశ్వరి తో కాంట్రాక్టర్‌తో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు.
ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, ఉపాధ్యక్షులు లగ్గోని శ్రీధర్ గౌడ్, ఆర్టీసీ కాలనీ అధ్యక్షులు ముకుంద్ రాజు, దుసరి మధుగౌడ్, జయపాల్ రెడ్డి, అరుణ్ గౌడ్, సంతోష్, ఇతర కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# రోల్ మోడల్స్‌తో ముఖాముఖి.. విద్యార్థులకు దిశానిర్దేశం





**వేములపల్లి, ఆగస్టు 8(ప్రజావినికిడి):**
వేములపల్లి మండల కేంద్రంలోని పీఎం తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ఉన్నత విద్యా సంస్థలకు చెందిన రోల్ మోడల్స్‌తో విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డీ సుజాత మాట్లాడుతూ రోల్ మోడల్స్‌తో సంభాషణ విద్యార్థుల్లో ఆలోచనా విధానాన్ని మార్చడంతో పాటు జీవిత సవాళ్లను ఎదుర్కొనే ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంబీబీఎస్ వైద్యురాలు పవిత్ర అయినాల విద్యార్థులతో మాట్లాడి సరైన నిర్ణయాలు, నాయకత్వ లక్షణాలు, సమస్యల పరిష్కారం, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, లక్ష్య సాధన, ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారుద

# గంజాయి నిర్మూలనకు పోలీసుల ఉక్కుపాదం

## శాంతినగర్‌లో నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్'తో విస్తృత తనిఖీలు



**అనంతగిరి, ఆగస్టు 7: ((ప్రజావినికిడి):**అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎస్ఐ ఏడుకొండల ఆధ్వర్యంలో డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది నార్కోటిక్ డాగ్ (రోలెక్స్)'తో తనిఖీలు చేపట్టారు. శాంతినగర్‌లోని హోటళ్లు, టీ దుకాణాలు, మెడికల్ దుకాణాలు, కూరగాయల దుకాణాలు, బహిరంగ ప్రదేశాల్లో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ సరఫరాను అరికట్టేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పోలీసులు సూచించారు. గంజాయి వినియోగం లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

# రూ.5 కోట్ల అంశానికి రూ.54 కోట్ల పెనాల్టీపై మంత్రులు కోమటిరెడ్డి, వివేక్ ఆగ్రహం

**ఆగస్టు 7:(ప్రజావినికిడి):**
రోడ్డు పనులు చేపట్టే చిన్న కాంట్రాక్టర్లపై మైనింగ్ శాఖ అధికారులు పది రెట్ల వరకు అతిగా పెనాల్టీలు విధించడంపై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సచివాలయంలో రహదారుల నిర్మాణం, కాంట్రాక్టర్ల ఇబ్బందులపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో వారు మాట్లాడారు. రూ.5 కోట్ల విలువైన అంశానికి ఏకంగా రూ.54 కోట్లు పెనాల్టీ విధించడం అత్యంత దారుణమని, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆత్మహత్యకు కారణమైన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి వివేక్‌ను కోమటిరెడ్డి కోరారు. అక్రమ మైనింగ్ చేసేవారిని వదిలేసి, రోడ్ల పనులు చేసే అమాయక కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని మంత్రులు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హ్యామ్ మోడల్ రోడ్ల పనులను వేగవంతం చేసి, 2028 నాటికి రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్లు నిర్మించడమే లక్ష్యమని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, మెటల్ పర్మిషన్ల పేరుతో వేధించవద్దని, కాంట్రాక్టర్ల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని మైనింగ్ శాఖ అధికారులను మంత్రి వివేక్ ఆదేశించారు.

# ఎస్ఐఆర్‌కు మరో మూడు రోజులే గడువు

**ఆగస్టు 10లోపు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదును నిర్ధారించుకోండి.. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి**





**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లాలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం తుది దశకు చేరుకుంది. ఈ నెల 10వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో ఇంకా మూడు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, జిల్లాలోని అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఎన్యుమరేషన్ ఫారాలను ఆగస్టు 10లోపు తప్పనిసరిగా సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (దీూాలు) సమర్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.
ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో, తప్పులులేకుండా రూపొందించాలనే లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు మాత్రమే కాకుండా విలువైన బాధ్యత కూడా అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం, వివరాలు సక్రమంగా ఉండడం స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలకు ఎంతో కీలకమని ఆయన అన్నారు.
ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు చివరి రోజు వరకు వేచి ఉండకుండా వెంటనే తమ పరిధిలోని బూత్ లెవల్ అధికారిని (దీూా) సంప్రదించి పూర్తి వివరాలతో ఫారాలను సమర్పించాలని సూచించారు. అసంపూర్ణంగా లేదా తప్పుగా నింపిన ఫారాల వల్ల దరఖాస్తుల పరిశీలనలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి సరైన సమాచారంతో ఫారాలు నింపాలని తెలిపారు.
ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్న వారు కూడా తమ వివరాలను ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కలెక్టర్ కోరారు. పేరు, ఇంటి చిరునామా, వయస్సు, లింగం, కుటుంబ వివరాలు లేదా ఇతర సమాచారంలో ఏవైనా పొరపాట్లు ఉంటే గడువు ముగిసేలోపు సరిదిద్దించుకోవాలని సూచించారు. అవసరమైతే సంబంధిత ఎన్నికల నమోదు అధికారి (జు=ూ), సహాయ ఎన్నికల నమోదు అధికారి (ూజు=ూ) లేదా బూత్ లెవల్ అధికారిని (దీూా) సంప్రదించి అవసరమైన మార్పులు చేయించుకోవచ్చని పేర్కొన్నారు.
జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసి ప్రజలకు అవసరమైన మార్గదర్శకాలు, సహాయ సహకారాలు అందిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నమోదు అధికారులు (జు=ూలు), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ూజు=ూలు), బూత్ లెవల్ అధికారులు (దీూాలు) కార్యాలయ వేళల్లో అందుబాటులో ఉంటూ ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, సందేహాల నివృత్తి, వివరాల సవరణ వంటి సేవలను అందిస్తున్నారని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకుండా భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన అధికారిక మార్గదర్శకాలను మాత్రమే అనుసరించాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ సూచించారు. గడువు చివరి రోజున అధిక రద్దీ ఏర్పడే అవకాశం ఉన్నందున వీలైనంత త్వరగా ఫారాలను సమర్పించడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవచ్చని చెప్పారు. చివరి నిమిషం వరకు వేచి ఉండడం వల్ల అనవసర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమానికి మరో మూడు రోజులే గడువు మిగిలి ఉంది. జిల్లాలోని ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలి. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు ఆగస్టు 10వ తేదీలోపు తప్పనిసరిగా సమర్పించాలి. ఇప్పటికే నమోదు చేసుకున్న వారు కూడా తమ వివరాలను పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలిఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగస్వాములు కావాలి. అని పిలుపునిచ్చారు. జిల్లాలోని అర్హులైన ప్రతి ఓటరు ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని, గడువు ముగిసేలోపు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించడం ద్వారా తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని జిల్లా యంత్రాంగం మరోసారి విజ్ఞప్తి చేసింది.

# అర్హతే ప్రామాణికం.. సంక్షేమమే లక్ష్యం

**అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు.. మంత్రి పొంగులేటి**

**తిరుమలాయపాలెం/
ఆగస్టు 7: (ప్రజావినికిడి):**
అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో అమలు చేస్తున్నామని తెలిపారు.
తిరుమలాయపాలెం మండలంలో శుక్రవారం పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. తిప్పారెడ్డిగూడెంరాకాసితండా బీటీ రోడ్డుకు రూ.2.10 కోట్లు, హైదర్‌సాయిపేట, పాతర్లపాడు గ్రామాల్లో గ్రామపంచాయతీ భవనాలకు చెరో రూ.20 లక్షలు, రాజారంతుమ్మగూడెం బీటీ రోడ్డుకు రూ.4.50 కోట్లతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు.



**పేదల సంక్షేమానికి పెద్దపీట**
ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు రైతుభరోసా కింద ఎకరాకు రూ.6 వేల పెట్టుబడి సాయం అందించామని, సన్నరకం వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని వివరించారు.

**ప్రతి పేద కుటుంబానికీ ఇల్లు**
ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇళ్ల కోసం ఎవరూ ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. త్వరలో రెండో విడత ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తామని, నిర్మాణ పురోగతికి అనుగుణంగా బిల్లులు నేరుగా ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.

**ఆగస్టు 15 నుంచి ఆసరా పింఛన్లు**
ఆగస్టు 15 నుంచి ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# టీపీసీసీ సోషల్ మీడియా ఛైర్మన్‌గా నవీన్ పెత్తెం

**తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక నియామకాలు**

**మీడియా, పబ్లిసిటీ శాఖ ఛైర్మన్‌గా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**సోషల్ మీడియా కోఆర్డినేటర్ పదవిని తిరస్కరించిన గీత అయినాల**

**ఈ నియామకాలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం**

**ఆగస్టు 7: ((ప్రజావినికిడి):**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)లో పలు కీలక నియామకాలు జరిగాయి. టీపీసీసీ సోషల్ మీడియా విభాగానికి నూతన ఛైర్మన్‌గా నవీన్ పెత్తెంను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నియమించింది. అలాగే మీడియా, పబ్లిసిటీ విభాగం ఛైర్మన్‌గా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకాలకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.



గతంలో సోషల్ మీడియా విభాగం కోఆర్డినేటర్‌గా పనిచేసిన నవీన్ పెత్తెం, ప్రస్తుతం రాష్ట్ర రవాణా అథారిటీలో సభ్యుడిగా కూడా ఉన్నారు. ఆయనతో పాటు సోషల్ మీడియా విభాగానికి కన్వీనర్లుగా కె.ఉజ్వల్ రెడ్డి, పి.వంశీకృష్ణలను నియమించారు. అంబాల శివకుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, వీరాపురం రామ్ లక్ష్మణ్, గీత అయినాల, ఎండీ అబిద్ అలీ, సుశీల్ కుమార్‌లను కోఆర్డినేటర్లుగా ఎంపిక చేశారు. అయితే, సోషల్ మీడియా విభాగం కోఆర్డినేటర్ పదవిని స్వీకరించేందుకు గీత అయినాల నిరాకరించారు. ప్రస్తుతం టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కన్వీనర్‌గా ఉన్న ఆమె, ఈ నియామకం పట్ల ధన్యవాదాలు తెలుపుతూనే, ఈ పదవిని తాను స్వీకరించడం లేదని 'ఎక్స్' ద్వారా ప్రకటించారు. తన పేరును జాబితా నుంచి తొలగించాలని నవీన్ పెత్తెంను కోరారు. ఆమె నిరాకరణకు గల కారణాలు వెంటనే తెలియరాలేదు. మరోవైపు, నవీన్ పెత్తెం నియామకంపై భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మద్దతుదారులు విమర్శలు గుప్పించారు.
కొత్త బాధ్యతలపై ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ.. తనకు ఈ అవకాశం కల్పించిన ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ వాణిని తెలంగాణ అంతటా బలంగా వినిపిస్తానని ఆయన పేర్కొన్నారు.

# మైసీలియం, వ్యవసాయ వ్యర్థాలతో 'ఫంగీ లెదర్'

**యువ పారిశ్రామికవేత్తల వినూత్న ఆవిష్కరణ**

**పర్యావరణహిత ప్రత్యామ్నాయ తోలు తయారీ**

**రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు.. ప్రత్యేక ప్రదర్శన**




**న్యూఢిల్లీ,ఆగస్టు 7(ప్రజావినికిడి):** బూట్లు, బ్యాగులు, బెల్టులు, జాకెట్లు, వాహనాల సీట్లు ఇలా మనం రోజూ ఉపయోగించే ఎన్నో వస్తువుల తయారీలో జంతువుల తోలును విస్తృతంగా వినియోగిస్తుంటారు. అయితే దీనికోసం లక్షలాది జంతువులు బలవుతుండగా, పర్యావరణ కాలుష్యం కూడా పెరుగుతోంది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నంలో ఒడిశాకు చెందిన ఓ స్టార్టప్ వినూత్న ఆవిష్కరణ చేసింది. శిలీంధ్రాల (ఫంగస్)లోని భాగమైన మైసీలియం, వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి జంతు తోలుకు ప్రత్యామ్నాయంగా 'ఫంగీ లెదర్'ను అభివృద్ధి చేసింది. ఈ పర్యావరణహిత ఉత్పత్తి ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో ప్రశంసలు అందుకుంది. ఒడిశాకు చెందిన అర్బన్-హైఫ్ బయోసైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే స్టార్టప్‌ను యువ పారిశ్రామికవేత్తలు నిషరాజ్ మహాపాత్ర, వివేక్ సింగ్ అనే ఇద్దరు స్నేహితులు స్థాపించారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఫ్యాషన్ రంగంలో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో వీరు ఈ సాంకేతికతను అభివృద్ధి చేశారు. శిలీంధ్రాల్లోని ప్రధాన భాగమైన మైసీలియంను ప్రత్యేక పద్ధతిలో పెంచి, దానిని సాగే గుణం కలిగిన తోలుగా మార్చే ప్రక్రియను రూపొందించారు. దీనివల్ల జంతు తోలు, సింథటిక్ లెదర్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించగల నాణ్యమైన బయో మెటీరియల్‌ను తయారు చేస్తున్నారు. ఈ వినూత్న ఉత్పత్తికి ఇప్పటికే విశేష గుర్తింపు లభించింది. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనలో ఈ స్టార్టప్ తమ ఉత్పత్తులను ప్రదర్శించగా ప్రశంసలు అందుకుంది. పర్యావరణ పరిరక్షణ, ఆధునిక బయోటెక్నాలజీ కలయికతో రూపొందిన ఈ ఫంగీ లెదర్ భవిష్యత్తులో ఫ్యాషన్ పరిశ్రమకు కొత్త దిశ చూపుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ స్టార్టప్ తయారు చేస్తున్న ఫంగీ లెదర్‌తో బ్యాగులు, బూట్లు, పర్సులు, బెల్టులు, వాచ్ పట్టీలు, దుస్తులు వంటి ఉత్పత్తులను రూపొందిస్తున్నారు. భవిష్యత్తులో ఫర్నిచర్, ఇంటీరియర్ డిజైన్, ఆటోమొబైల్ పరిశ్రమ, లైఫ్‌స్టైల్ ఉత్పత్తుల తయారీలో కూడా దీనిని వినియోగించే అవకాశాలు ఉన్నాయని సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. అంతేకాదు, ఈ బయో మెటీరియల్‌ను ప్యాకేజింగ్, నిర్మాణ రంగం, ఇన్సులేషన్ మెటీరియల్స్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లకు ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగించవచ్చని వారు పేర్కొంటున్నారు. ఫంగీ లెదర్ తయారీ తర్వాత మిగిలిపోయే సేంద్రియ పదార్థాలను కూడా పూర్తిగా రీసైకిల్ చేయడం వల్ల వ్యర్థాలు దాదాపు ఉండవు. ఈ వినూత్న ఉత్పత్తి తయారీకి వరి పొట్టు, చెక్క ముక్కలు వంటి వ్యవసాయ వ్యర్థాలను వినియోగిస్తారు. ముందుగా వాటిని క్రిమిరహితం చేసి, ప్రయోగశాలలో తయారుచేసిన ప్రత్యేక పోషక మాధ్యమంతో కలుపుతారు. అనంతరం నియంత్రిత ఉష్ణోగ్రత, తేమ ఉన్న గదిలో పెద్ద ట్రేలలో ఉంచుతారు. కొన్ని రోజుల తర్వాత మైసీలియం క్రమంగా పెరిగి మొత్తం ఉపరితలాన్ని ఆక్రమిస్తుంది. సుమారు 20 రోజుల తర్వాత ఇది దట్టమైన పీచు నిర్మాణంగా మారుతుంది. దాదాపు 30 రోజుల తర్వాత ఆ పొరను సేకరించి, ప్రత్యేక ప్రక్రియల ద్వారా శుద్ధి చేసి, సాగే గుణం కలిగిన తోలుగా మారుస్తారు. చివరగా దీనిని అవసరానికి అనుగుణంగా రంగులు, ఫినిషింగ్ ఇచ్చి మార్కెట్‌కు సిద్ధం చేస్తారు.

# జీఐ ట్యాగ్‌తో కుప్పడం పట్టుకు మరింత విశిష్టత

**ఉచిత విద్యుత్తు, రూ.25 వేల ఆర్థిక సాయంతో ఊరట -సీఎం చంద్రబాబుతో ముఖాముఖిలో చేనేత కుటుంబాలు**

**చీరాల,ఆగస్టు 7(ప్రజావినికిడి):** వన్ డిస్ట్రిక్ట్‌వన్ ప్రొడక్ట్ ద్వారా కుప్పడం పట్టు చీరలకు మరింత విశిష్టమైన గుర్తింపు లభించిందని, జీఐ ట్యాగ్‌తో అమ్మకాలు 30 శాతం మేర పెరిగాయని చేనేత కుటుంబాలు సీఎం చంద్రబాబుతో అన్నారు. గత ఏడాది చీరాలలో తయారైన కుప్పడం పట్టు తోపాటు అత్యుత్తమ వృత్తి నైపుణ్యానికి కేంద్ర ప్రభుత్వ అవార్డు దక్కడం గర్వకారణమన్నారు. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతన్న సేవలో పథకాన్ని చీరాల నియోజకవర్గం కొత్తపేటలో ప్రారంభించారు. కొత్తపేట గ్రామంలోని ఓ చేనేత మగ్గం యూనిట్ ను ముఖ్యమంత్రి సందర్శించారు. చేనేత మగ్గం వద్దకు వచ్చిన ముఖ్యమంత్రికి చేనేత యూనిట్ యజమాని బండారు బాలసుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు. అనంతరం చేనేత కార్మికులతో సీఎం మాట్లాడారు. కుప్పడం పట్టు చీరల ప్రత్యేకత, సంప్రదాయ నేత వృత్తి నైపుణ్యం, మార్కెట్ పరిస్థితులపై వారితో చర్చించారు. ప్రభుత్వ సాయం మాకు కొండంత అండ : చేనేత కార్మికులుచేనేతల జీవనోపాధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై చేనేత



వర్క్‌షాప్‌లోని కార్మికులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. వర్క్‌షాప్ ఏర్పాటుకు దారితీసిన ఆలోచన, యూనిట్ స్థాపన, ఎదురైన సవాళ్లు, వాటిని అధిగమించి తీర్చిదిద్దిన తీరు, యూనిట్ ను సమర్థంగా నడిపిస్తున్న అంశాన్ని వారు సీఎంకు వివరించారు. ముందుగా కంచి బోర్డర్ చీరల తయారీ దారు బత్తా ధనుంజయరావుతో ముఖ్యమంత్రి మాట్లాడారు. కుటుంబ పరిస్థితులు, చేనేత వృత్తి, ఉత్పత్తి వ్యయం, ఆదాయం, మార్కెటింగ్, విక్రయాల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఎంతో ఉపయోగపడుతోందని, రూ.25 వేల ఆర్థిక సాయం తమకు ప్రోత్సాహంగా ఉంటుందని వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి బండారు బాలసుబ్రహ్మణ్యంతో కలిసి వర్క్‌షాప్ లోని తొలి అంతస్తును పరిశీలించారు. భవనాన్ని విస్తరించి మరిన్ని మగ్గాలు ఏర్పాటు చేసి మరింత మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలన్న ప్రణాళికలను ఆయన సీఎంకు వివరించారు. కోవిడ్ కారణంగా నిలిచిపోయిన విస్తరణ పనులను తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న ఇతర చేనేత కార్మికులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. బొడ్డు అరుణ అనే మహిళ మగ్గం పై చీర నేస్తున్న తీరును సీఎం ఆసక్తిగా పరిశీలించారు. ప్రభుత్వం అందించిన రూ.25 వేల ఆర్థిక సాయం తమ బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు మొబైల్ ఫోన్లలో వచ్చిన సంక్షిప్త సందేశాన్ని కార్మికులు ముఖ్యమంత్రికి చూపించారు. ప్రభుత్వ సహకారంతో తమ జీవనోపాధికి భరోసా లభించిందని చేనేతలు సంతోషం వ్యక్తం చేశారు.

××××××××××××××××××××××

# ఒక దేశంపై దాడి జరిగితే మూడుదేశాలపై దాడి జరిగినట్టే..

**పాక్, సౌదీ, టర్కీ మధ్య చారిత్రక ఒప్పందం**

**ఆగస్టు 7(ప్రజావినికిడి):** పశ్చిమాసియా భౌగోళిక రాజకీయాల్లో ఒక చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. , పాకిస్థాన్, సౌదీ అరేబియా, టర్కీ దేశాలు శుక్రవారం పవిత్ర మక్కా నగరంలో 'మక్కా ఉమ్మడి రక్షణ ఒప్పందం'పై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం, ఈ మూడు దేశాల్లో ఏ ఒక్కదానిపై సాయుధ దాడి జరిగినా, దానిని మూడు దేశాలపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. సామూహిక రక్షణను బలోపేతం చేయడం, సైనిక సహకారాన్ని మరింత లోతుగా విస్తరించడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం. ఈ ఒప్పందంలో భాగంగా ఉమ్మడి సైనిక విన్యాసాలు, శిక్షణ కార్యక్రమాలు, రక్షణ సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, గూఢచార సమాచార మార్పిడి వంటి అంశాలు ఉన్నాయి. అయితే ఇది పూర్తిగా రక్షణాత్మక ఒప్పందమని, ఏ ఒక్క దేశానికీ వ్యతిరేకం కాదని టర్కీ అధికారి ఒకరు స్పష్టం చేశారు. ఈ కూటమిలో చేరాలనుకునే ఇతర ప్రాంతీయ భాగస్వాములకు తలుపులు తెరిచే ఉంటాయని, ఈ ఒప్పందం వల్ల టర్కీ నాటో సభ్యత్వం వంటి ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక, బహుపాక్షిక ఒప్పందాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన వివరించారు.

మక్కాలో జరిగిన ఈ ఒప్పందంపై సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంతకాలు చేశారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఉమ్రా చేసేందుకు సౌదీ వచ్చిన షరీఫ్, ఈ ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతో పాటు పాకిస్థాన్



ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ కూడా హాజరు కావడం గమనార్హం. దాదాపు ఏడాది కాలంగా జరుగుతున్న చర్చల ఫలితంగా ఈ ఒప్పందం రూపుదిద్దుకుంది. 2025 సెప్టెంబర్‌లో పాకిస్థాన్, సౌదీ అరేబియా మధ్య జరిగిన వ్యూహాత్మక ఒప్పందానికి ఇది కొనసాగింపుగా భావిస్తున్నారు. ఈ మూడు దేశాల మధ్య దశాబ్దాలుగా బలమైన సైనిక సంబంధాలు ఉన్నాయి.పశ్చిమాసియాలో ఇరాన్, దాని మిత్రపక్షాలైన హూతీలు, ఇరాకీ మిలీషియాల నుంచి సౌదీ, ఇతర గల్ఫ్ దేశాలపై క్షిపణి, డ్రోన్ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఒప్పందం ప్రాధాన్యత సంతరించుకుంది. హర్మూజ్ జలసంధి వంటి కీలక సముద్ర మార్గాల్లో ఇంధన రవాణాకు ఆటంకాలు, ఇజ్రాయెల్-గాజా-లెబనాన్ ఉద్రిక్తతల నడుమ తమ భద్రతను పటిష్ఠం చేసుకునేందుకు ఈ దేశాలు ఏకమయ్యాయి. ముఖ్యంగా రక్షణ భాగస్వామ్యం కోసం కేవలం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలన్న సౌదీ అరేబియా దీర్ఘకాలిక వ్యూహంలో ఇది ఒక కీలక ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ కూటమిలోని మూడు దేశాలకు ప్రత్యేక బలాలు ఉన్నాయి. సౌదీ అరేబియాకు అపారమైన చమురు సంపద, ఇస్లాం పవిత్ర స్థలాలకు సంరక్షకుడిగా హోదా ఉంది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఏకైక ముస్లిం మెజారిటీ దేశం కాగా, టర్కీ నాటోలో రెండవ అతిపెద్ద సైన్యం, వేగంగా అభివృద్ధి చెందుతున్న రక్షణ పరిశ్రమను కలిగి ఉంది. మూడు ప్రధాన సున్నీ ముస్లిం దేశాలు భద్రతాపరంగా ఏకం కావడం రాజకీయంగా ఒక బలమైన సంకేతమని నిపుణులు పేర్కొంటున్నారు.

# అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం కఠినతరం

**కీలక నిర్ణయం దిశగా ట్రంప్ ముందడుగు**



**న్యూఢిల్లీ,ఆగస్టు 7(ప్రజావినికిడి):** అమెరికాలో జన్మహక్కు పౌరసత్వం నిబంధనలను కఠినతరం చేసే దిశగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలిన కొన్ని వారాలకే, ఆ నిబంధనలను పరిమితం చేసేలా రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై గురువారం ఆయన సంతకం చేశారు. గతంలో జారీ చేసిన విస్తృత ఆదేశాలతో పోలిస్తే ఇవి పరిమిత స్థాయిలో ఉన్నప్పటికీ, వీటిపై కూడా న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. మొదటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అమెరికాలో జన్మించిన పిల్లలకు పౌరసత్వం దక్కకుండా నిబంధనలు విధించారు. ఇద్దరు తల్లిదండ్రులు అమెరికా పౌరులు కానప్పుడు, వారిలో ఒకరిని 'శత్రు దేశస్థుడు'గా, అంటే విదేశీ ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా గుర్తిస్తే, వారి పిల్లలకు పౌరసత్వం వర్తించదు. దీంతోపాటు దౌత్యపరమైన మినహాయింపులు ఉన్న విదేశీ ప్రభుత్వ ఉద్యోగులు, కేవలం పౌరసత్వం కోసమే చేసుకున్న వాణిజ్య ఒప్పందాలు (కొన్ని సరోగసీ కేసులు), ఫెడరల్ చట్టం ద్వారా పౌరసత్వం కల్పించని యూఎస్ టెరిటరీలలో జన్మించిన వారికి కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. ఇక, రెండో ఆదేశం పూర్తిగా 'బర్త్ టూరిజం'ను లక్ష్యంగా చేసుకుంది. కేవలం బిడ్డకు అమెరికా పౌరసత్వం ఇప్పించడం కోసమే దేశానికి వచ్చేవారిని అడ్డుకోవాలని ఈ ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇలాంటి వారికి వీసాలు నిరాకరించడం, అధికారిక అనుమతులు రద్దు చేయడం, దేశంలోకి ప్రవేశాన్ని నిరోధించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలను ఆదేశించారు. కాగా, 14వ రాజ్యాంగ సవరణ కింద అమెరికాలో పుట్టిన దాదాపు ప్రతి ఒక్కరికీ పౌరసత్వం లభిస్తుందని జూన్ 30న 'ట్రంప్ వర్సెస్ బార్బరా' కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు జన్మహక్కు పౌరసత్వాన్ని ఒక 'జోక్'గా మార్చిందని ట్రంప్ విమర్శించారు. అందుకే తమ ప్రభుత్వం 'కొన్ని సర్దుబాట్లు' చేస్తోందని వ్యాఖ్యానించారు. చారిత్రకంగా దౌత్యవేత్తలు, ఆక్రమణ దళాలకు చెందిన వారికి మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపులు ఉండేవి. ఇప్పుడు ట్రంప్ జారీ చేసిన ఈ కొత్త ఆదేశాలు సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్న మినహాయింపుల పరిధిలోనే ఉన్నప్పటికీ, వాటి సరిహద్దులను పరీక్షించేలా ఉన్నాయని, ఇవి కూడా న్యాయస్థానంలో సవాలుకు గురయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

.................

# హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కొత్త క్లౌడ్ రీజియన్..

**ఏఐ సేవలకు మరింత ఊతం**




**హైదరాబాద్,ఆగస్టు 7 (ప్రజావినికిడి):**ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, భారత్‌లో తన క్లౌడ్ సేవలను మరింత విస్తరించింది. హైదరాబాద్ కేంద్రంగా "ఇండియా సౌత్ సెంట్రల్" పేరుతో తన నూతన క్లౌడ్ రీజియన్‌ను ప్రారంభించింది. ఈ కొత్త కేంద్రం ఏర్పాటుతో దేశంలో మైక్రోసాఫ్ట్ క్లౌడ్ రీజియన్ల సంఖ్య నాలుగుకు చేరుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఎంటర్‌ప్రైజ్ సేవలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ వెల్లడించింది. తెలంగాణలో ఏర్పాటైన ఈ నూతన రీజియన్ ద్వారా వినియోగదారులు తమ డేటాను స్థానికంగానే భద్రపరుచుకోవచ్చు. దీనివల్ల అత్యున్నత భద్రతతో పాటు వేగవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే పూణె, చెన్నై, ముంబై నగరాల్లో మైక్రోసాఫ్ట్‌కు క్లౌడ్ రీజియన్లు ఉండగా, తాజా విస్తరణతో భారత్‌లో అతిపెద్ద హైపర్‌స్కేల్ క్లౌడ్ నెట్‌వర్క్ కలిగిన సంస్థగా మైక్రోసాఫ్ట్ నిలిచింది. సేవల్లో ఎలాంటి అంతరాయాలు కలగకుండా ఉండేందుకు వీలుగా ఈ కేంద్రంలో మూడు అవైలబిలిటీ జోన్‌లను ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా, 2030 నాటికి నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించే లక్ష్యంతో ఇందులో "జీరో-వాటర్ కూలింగ్" సాంకేతికతను వినియోగిస్తున్నారు. అదానీ గ్రూప్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పీబీ పే వంటి ప్రముఖ భారతీయ సంస్థలు ఇప్పటికే ఈ హైదరాబాద్ రీజియన్ సేవలను వినియోగించుకుంటున్నాయి. భారత్‌లో డిజిటల్, ఏఐ మౌలిక సదుపాయాల కోసం మైక్రోసాఫ్ట్ ప్రకటించిన 20.5 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులలో భాగంగా ఈ నూతన రీజియన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికతతో విలువైన ఫలితాలను సాధించాలంటే, డేటాకు సమీపంలో నమ్మకమైన మౌలిక సదుపాయాలు ఉండటం అత్యంత కీలకమని పేర్కొన్నారు.

...................

# నిజాయితీ ఉంటే అమిత్ షాతో రాజీనామా చేయించండి

**మోహన్ భాగవత్‌కు కేసీ వేణుగోపాల్ సవాల్**



**న్యూఢిల్లీ,ఆగస్టు 7 (ప్రజావినికిడి):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల జెన్-జీపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ శుక్రవారం తీవ్రంగా స్పందించారు. యువత పట్ల ఆయనకు నిజంగా నిజాయితీ ఉంటే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేత రాజీనామా చేయించాలని సవాల్ విసిరారు. అంతేకాదు ప్రస్తుతం ప్రభుత్వాన్ని ఆర్ఎస్ఎస్ నడిపిస్తోందని, కనుక నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై ఇటీవల జరిగిన పోలీసు చర్యకు ఆ సంస్థే బాధ్యత వహించాలని అన్నారు.ప్రభుత్వాన్ని ఆర్ఎస్ఎస్ నియంత్రిస్తోంది. వారికి జెన్ జీ యువతపై నిజంగానే శ్రద్ధ ఉంటే, కేంద్ర హోంమంత్రిని రాజీనామా చేయమని మోహన్ భాగవత్ అడగాలి. లేదంటే కనీసం పార్లమెంట్‌కు వచ్చి విద్యార్థులకు, అలాగే ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పాలి. విద్యార్థుల పట్ల ఆయనకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, పెల్లెట్ గన్స్, లాఠీఛార్జ్ రూపంలో విద్యార్థులపై జరిగిన అణచివేతను ఆయన ఖండించాలి. కానీ దీనిపై ఆయన ఎందుకు మౌనంగా ఉన్నారు ఇవన్నీ కేవలం కంటితుడుపు చర్యలు మాత్రమేనని అన్నారు.

# ‘కొరియన్ కనకరాజు’కు అదిరిపోయే ఆరంభం




వరుణ్ తేజ్ హీరోగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘కొరియన్ కనకరాజు’ బాక్సాఫీస్ వద్ద శుభారంభం చేసింది. వినూత్నమైన ప్రచారంతో విడుదలకు ముందే మంచి హైప్ సంపాదించుకున్న ఈ చిత్రం, ఇప్పుడు బలమైన అడ్వాన్స్ బుకింగ్స్, ప్రీమియర్ షోల నుంచి వచ్చిన మంచి టాక్‌తో మంచి వసూళ్ల దిశగా దూసుకెళతోంది. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ కెరీర్‌కు ఈ సినిమా విజయం అత్యంత కీలకంగా మారింది. సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తికి అడ్వాన్స్ బుకింగ్స్ అద్దం పట్టాయి. ముఖ్యంగా చివరి 24 గంటల్లో టికెట్ల అమ్మకాలు భారీగా పెరిగాయి. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో మాత్రమే సుమారు 33 వేలకు పైగా టికెట్లు అమ్ముడవడం విశేషం. దీనికి తోడు విడుదలకు ముందు రోజు హైదరాబాద్ సహా పలు నగరాల్లో ఏర్పాటు చేసిన పెయిడ్ ప్రీమియర్ షోలకు అద్భుతమైన స్పందన లభించింది. చాలా షోలు హౌస్‌ఫుల్ కాగా, సినిమా చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా వరుణ్ తేజ్ కామెడీ టైమింగ్, ఆయన నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. సినిమాలోని కొన్ని కామెడీ సన్నివేశాలు థియేటర్లలో కడుపుబ్బా నవ్విస్తున్నాయని, హారర్‌తో కూడిన వినోదం బాగా వర్కౌట్ అయిందని పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తోంది. ప్రమోషన్ల సమయంలో వరుణ్ తేజ్ వ్యక్తం చేసిన ధీమాకు తగ్గట్టుగానే సినిమా ఉందని ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాల నుంచి గట్టి పోటీ లేకపోవడం కూడా ‘కొరియన్ కనకరాజు’కు కలిసొచ్చే అంశంగా ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ సానుకూల పరిస్థితుల్లో తొలి వారాంతంలో సినిమా భారీ వసూళ్లను నమోదు చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మొత్తంగా మంచి బజ్, పాజిటివ్ టాక్‌తో మొదలైన ‘కొరియన్ కనకరాజు’ వరుణ్ తేజ్‌కు చాలా కాలంగా ఎదురుచూస్తున్న విజయాన్ని అందిస్తుందో లేదో చూడాలి.

# ఓటీటీ లోకి జన నాయగన్





తమిళనాడు ముఖ్యమంత్రి, కోలీవుడ్ సూపర్ స్టార్ దళపతి విజయ్ నటించిన ఆఖరి చిత్రం ‘జన నాయగన్’ (తెలుగులో ‘జన నాయకుడు’). రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో అడుగుపెట్టడానికి ముందు విజయ్ నటించిన సినిమా కావడంతో, మొదటి నుంచి ఈ ప్రాజెక్ట్‌పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ ఏడాది సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ సినిమా సెన్సార్ వివాదాలు, తదితర కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు అన్ని అడ్డంకులను దాటుకుని జూలై 23న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదలైంది. మొదటి షో నుంచే మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకున్నప్పటికీ, విజయ్ క్రేజ్ కారణంగా ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద చెప్పుకోదగిన కలెక్షన్స్ రాబట్టింది. ఇప్పుడీ సినిమా ఓటీటీ ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయింది. ‘జన నాయగన్’ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ‘జీ5’ ఫ్యాన్సీ రేటుకు దక్కించుకుంది. లేటెస్ట్ రిపోర్ట్స్ మేరకు, ఈ సినిమా ఆగస్టు 21వ తేదీ నుంచి జీ5 లో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఒరిజినల్ తమిళ వెర్షన్‌తో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి ఈ చిత్రాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. త్వరలోనే దీనిపై ఓటీటీ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రానుంది. మాస్ చిత్రాల దర్శకుడు హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ యాక్షన్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ దాదాపు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, మమితా బైజు ఒక ముఖ్యమైన పాత్రలో ఆకట్టుకుంది. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ పవర్‌ఫుల్ విలన్‌గా మెప్పించారు. వీరితో పాటు ప్రకాష్ రాజ్, ప్రియమణి, గౌతమ్ వాసుదేవ్ మీనన్, నాజర్, నరైన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందించారు.

## భావోద్వేగభరితంగా ‘విశ్వనాథ్ & సన్స్’ ట్రైలర్ !



తమిళ కథానాయకుడు సూర్య నటిస్తున్న స్ట్రయిట్ తెలుగు చిత్రం ‘విశ్వనాథ్ & సన్స్’ వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఆగస్టు 14, 2026న ప్రపంచవ్యాప్తంగా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను శుక్రవారం (నేడు) విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను గమనిస్తే ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందుతోన్న కుటుంబ కథా చిత్రంగా ‘విశ్వనాథ్ & సన్స్‘ ప్రేక్షకుల ముందుకు రాబోతుందనే విషయాన్ని ట్రైలర్ ద్వారా మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు. ‘నా బాబు ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ కొట్టాలి‘ అంటూ రాధికా శరత్ కుమార్ డైలాగ్ నుంచి, గెలిచే వరకు ఆగకూడదు.. గెలిచిన తరువాత ఆ గెలుపు గురించి ఎక్కువ మాట్లాడకూడదు అంటూ సూర్య చెప్పే డైలాగ్ వరకు ట్రైలర్ ఆద్యంతం ఎంతో భావోద్వేగభరితంగా అనిపిస్తుంది. ‘నీ సీటు చాలా స్ట్రాంగ్‘, ‘ఇప్పుడు ఎందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు‘ అంటూ కథనాయిక మమితా బైజు సూర్యను టీజ్ చేస్తూ చెప్పే సంభాషణలు ఫన్నీగా అనిపించాయి. ట్రైలర్‌లో ఎమోషన్స్, సెన్సిటివ్ ఎంటర్‌టైన్‌మెంట్, సెంటిమెంట్ ఇలా అన్నీ మిక్స్ చేసి దర్శకుడు సినిమా కథాంశాన్ని ఆడియన్స్‌కు ట్రైలర్ ద్వారా హింట్ ఇచ్చే ప్రయత్నం చేశాడు. నలభై ఏళ్ల వయసులో అంతర్జాతీయ పిస్టల్ షూటర్‌గా సూర్య ఎలా ఎదిగాడు? అనే అంశాన్ని ఈ చిత్రంలో చూపించబోతున్నారు. ట్రైలర్‌తో ఆసక్తి కలిగించి సినిమా గురించి వెయిట్ చేసే విధంగా దర్శకుడు వెంకీ అట్లూరి చేసిన ట్రైలర్ కట్ బాగుంది. జీవీ ప్రకాష్ కుమార్ నేపథ్య సంగీతం ఆహ్లాదంగా అనిపించింది.

## ట్రెడిషనల్ లుక్ లో క్యూట్ ఎక్స్ప్రెషన్స్.. రితికా నాయక్ లేటెస్ట్ పిక్స్!



టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న ఢిల్లీ భామ రితికా నాయక్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తన నటనతోనే కాకుండా, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కుర్రకారు హృదయాలను దోచుకుంటోంది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా షేర్ చేసిన ట్రెడిషనల్ ఫొటోషూట్ పిక్స్ నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతూ అభిమానులను అలరిస్తున్న రితికా నాయక్ లేటెస్ట్ విశేషాలు మీకోసం. టాలీవుడ్‌లో లక్కీ హీరోయిన్‌గా ముద్ర: ఢిల్లీ నుంచి వచ్చిన రితికా నాయక్ చాలా తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పటివరకు చేసిన సినిమాలన్నీ మంచి విజయాన్ని సాధించడంతో ఆమెను టాలీవుడ్‌లో లక్కీ హీరోయిన్‌గా అభివర్ణిస్తున్నారు. ఇక కెరీర్ ప్రారంభంలోనే వరుస విజయాలు అందుకోవడం వల్ల ఆమెకు అవకాశాలు వెల్లువలా వస్తున్నాయి. తన క్యూట్‌నెస్‌తో ప్రతి సినిమాలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. యంగ్ హీరో విశ్వక్ సేన్ నటించిన ‘అశోకవనంలో అర్జున కళ్యాణం’ సినిమాతో రితికా తెలుగు తెరపై మెరిశారు. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా, తన నటనతో మంచి మార్కులు కొట్టేశారు. ఆ తర్వాత నేచురల్ స్టార్ నాని నటించిన ‘హాయ్ నాన్న’ సినిమాలో ఆయన కూతురిగా చిన్న పాత్ర పోషించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఇక అనంతరం తేజా సజ్జ సరసన వచ్చిన ‘మిరాయ్’ చిత్రంతో బిగ్గెస్ట్ హిట్ కొట్టారు. ఇటీవల వచ్చిన ‘కొరియన్ కనకరాజు’ కూడా విజయం సాధించడంతో ఆమె హ్యాట్రిక్ సక్సెస్‌లను తన ఖాతాలో వేసుకున్నారు.

## నాగార్జున చేతుల మీదుగా ‘పల్ల బురుసు’ ట్రైలర్..

### కథలో ఊహించని మలుపు



అక్కినేని నాగార్జున చేతుల మీదుగా ‘పళ్ల బురుసు’ సినిమా ట్రైలర్ విడుదలైంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఆగస్టు 14న సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ‘పళ్ల బురుసు’ ట్రైలర్‌ను విడుదల చేసిన నాగార్జున.. ఇది కేవలం వినోదాత్మక చిత్రం మాత్రమే కాదని, ప్రతి కుటుంబానికి దగ్గరగా ఉండే భావోద్వేగాలను చూపించే సినిమా అని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఆగస్టు 14 నుంచి థియేటర్లలో తప్పకుండా చూడాలని ప్రేక్షకులను కోరారు.ట్రైలర్ ఆరంభం నుంచే ఆసక్తిని పెంచుతోంది. తన కొడుకు టూత్‌బ్రష్ కొనివ్వలేదంటూ ఓ వృద్ధుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తాడు. చిన్న విషయానికి పోలీస్ కేసా అంటూ అక్కడున్న వాళ్లంతా ఆశ్చర్యపోతారు. అయితే కథ ముందుకు సాగేకొద్దీ తండ్రి మనసులోని బాధ బయటపడుతుంది. కొడుకుతో పెరిగిన దూరం, తన మాట వినిపించాలనే తండ్రి తపనను దర్శకుడు భావోద్వేగంగా చూపించాడు.‘పళ్ల బురుసు’ ట్రైలర్‌లో మరో సన్నివేశం మరింత ఆసక్తి కలిగిస్తుంది. కథానాయకుడు తన సమాధిని తానే తవ్వుకుంటూ కనిపిస్తాడు. ఆ సన్నివేశం వెనుక ఉన్న కారణం ఏంటన్న ఆసక్తిని ట్రైలర్ పెంచింది. హాస్యాన్ని, భావోద్వేగాలను సమంగా మేళవిస్తూ కుటుంబ బంధాల్లో వస్తున్న మార్పులను సినిమా చూపించబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ ‘పళ్ల బురుసు’ చిత్రాన్ని నిర్మించాయి. గోమతి, ప్రజ్వల్ యాద్మ, సుజాత కీలక పాత్రలు పోషించారు. పవన్ సీహెచ్ సంగీతం అందించగా, వినోద్ కె. బంగారి సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించారు.

## ‘ధురంధర్‘ ప్రభంజనం..

### వరల్డ్ నెం.1 నాన్-ఇంగ్లీష్ చిత్రంగా రికార్డ్



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ ‘ధురంధర్‘ అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనతను దక్కించుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వీక్షణలు పొందిన నాన్-ఇంగ్లీష్ చిత్రంగా ఈ సినిమా రికార్డు సృష్టించింది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ కో-సీఈవో టెడ్ సరాండోస్ వెల్లడించారు.‘ఎక్స్‌ప్రెస్ అడ్డా‘ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, , ఈ ఏడాది అమెరికా, యూకే చిత్రాల తర్వాత అంతర్జాతీయంగా అత్యధిక వ్యూస్ సాధించిన చిత్రంగా ‘ధురంధర్‘ నిలిచిందని పేర్కొన్నారు. గణాంకాల ప్రకారం, 2026 జనవరి నుంచి జూన్ మధ్య కాలంలో ఈ సినిమా ఏకంగా 37 మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. ఏకకాలంలో 22 దేశాల్లో నెట్‌ఫ్లిక్స్ చార్టులలో ఈ చిత్రం అగ్రస్థానంలో నిలవడం విశేషం.ఆదిత్య ధర్ దర్శకత్వంలో రెండు భాగాలుగా రూపొందిన ఈ ఫ్రాంచైజీ, ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద రూ. 3,100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టి సత్తా చాటింది. 2025 డిసెంబర్‌లో విడుదలైన మొదటి భాగం ఘనవిజయం సాధించగా, ఈ ఏడాది మార్చిలో వచ్చిన సీక్వెల్ ‘ధురంధర్: ది రివెంజ్’ భారత్‌లో రూ. 1,000 కోట్ల నెట్ వసూళ్లు సాధించిన తొలి బాలీవుడ్ చిత్రంగా చరిత్ర సృష్టించింది.భారతీయ కంటెంట్‌కు అంతర్జాతీయంగా ఆదరణ విపరీతంగా పెరుగుతోందని టెడ్ సరాండోస్ కొనియాడారు. 2024 నుంచి ప్రతీ వారం ఏదో ఒక భారతీయ సినిమా లేదా సిరీస్ నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ టాప్-10 జాబితాలో స్థానం సంపాదించుకుంటోందని ఆయన గుర్తుచేశారు. ‘స్క్విడ్ గేమ్‘ లేదా ‘మనీ హీస్ట్‘ వంటి భారీ గ్లోబల్ హిట్స్ భారత్ నుంచి ఎప్పుడు వస్తాయని చాలామంది అడుగుతుంటారని, అయితే భారతీయ చిత్రాలు ఇప్పటికే ఆ స్థాయి ఘనతను తరుచూ సాధిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613